శనగ నూర్పిడి యంత్రం బోల్తా

ఐదుగురు కూలీలకు గాయాలు



ఘటనా స్థలంలో గాయాలతో పడి ఉన్న కూలీలు

వట్టిచెరుకూరు (ప్రత్తిపాడు): శనగ నూర్పిడి యంత్రం బోల్తా పడి ఆరుగురు కూలీలు గాయపడిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వట్టిచెరుకూరు మండలంలో శనగనూర్పిడి చేసేందుకు గుంటూరు నల్లపాడు నుంచి శనగ నూర్పిడి యంత్రాన్ని ట్రాక్టర్‌కు కట్టుకుని పది మంది కూలీలు శనివారం ఉదయం చమళ్ల మూడి నుండి వట్టిచెరుకూరు వైపు వెళుతున్నారు. అదే సమయంలో కాట్రపాడు అడ్డరోడ్డు వద్ద అదుపుతప్పి ట్రాక్టరు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గుంటూరుకు చెందిన తాటిపూడి రాధ, తిరుపతమ్మ, దుద్దూరి శంకరమ్మ, వేటగిరి జయమ్మ, మానికల కుమారిలకు గాయాలయ్యాయి. వీరిని 108లో గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. ఘటన విషయం తెలియడంతో బాధితుల బంధువులు, కుటుంబసభ్యులు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. బాధితులంతా కూలీలు కావడంతో ఆయా కుటుంబాలు విలపిస్తున్నాయి.

సమాజాభివృద్ధికి దోహదం చేసే పరిశోధనలు రావాలి



బిట్స్ పిలానీ ఉపకులపతి రామ్‌గోపాల్‌రావును సత్కరిస్తున్న నిర్వాహకులు

గుంటూరుఎడ్యుకేషన్: ఇంజినీరింగ్ విద్యార్థులు సమాజాభివృద్ధికి దోహదం చేసే పరిశోధనలు చేయాలని హైదరాబాద్‌లోని బిట్స్ పిలానీ ఉపకులపతి డాక్టర్ వి.రామ్‌గోపాల్‌రావు పేర్కొన్నారు. కన్నావారితోటలోని గుంటూరు వైద్య కళాశాల ఆడిటోరియంలో శనివారం సొసైటీ ఫర్ ఇంజినీరింగ్ ఎడ్యుకేషన్ ఇండియా ఆధ్వర్యంలో మేకపాటి గౌతంరెడ్డి మెమోరియల్ పురస్కారాలను ప్రదానం చేశారు. ఇంజినీరింగ్ అధ్యాపకులకు ''భవిష్యత్తులో ఇంజినీరింగ్ విద్య'' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో రామ్‌గోపాల్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు తమ నూతన ఆవిష్కరణలకు పేటెంట్స్ పొందడం ఎంతో కీలకమని, పారిశ్రామీకరణ, పరిశోధనలో నాణ్యత అంతర్జాతీయ పరిశోధనా అంశాలను వివరించారు. బిట్స్ పిలానీ విశ్రాంత డైరెక్టర్ వీఎస్ రావు, ఎఫ్‌ట్రానిక్స్ ఎండీ దాసరి రామకృష్ణ, సామాజిక ఇంజినీరు చందు సాంబశివరావు, ఆచార్య రవిశంకర్ తదితరులు పాల్గొని సదస్సు నిర్వహణలో సహాయ, సహకారాలను అందించిన మేకపాటి విక్రమ్ రెడ్డి, మేకపాటి రాజమోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్‌ఐటీలో పరిశోధన చేస్తున్న డాక్టర్ ఎస్‌పీ పాడీకి మేకపాటి గౌతమ్‌రెడ్డి స్మారక ఉత్తమ సంచాలకుని పురస్కారం ప్రదానం చేశారు. వివిధ ఇంజినీరింగ్ కళాశాలకు అధ్యాపకులకు, యాజమాన్యాలకు సొసైటీ ఫర్ ఇంజినీరింగ్ ఎడ్యుకేషన్ ఇండియా తరఫున చందు రవిశంకర్ ధన్యవాదాలు తెలిపారు.

22 కిలోల గంజాయి స్వాధీనం



ఏసీపీ ఎం.రమేష్, సీఐ మోహనరెడ్డి, ఎస్‌ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మైలవరం: గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు కొండా రమేష్, సిలారపు అజయ్‌లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 22 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ అజిత వేజండ్ల తెలిపారు. మైలవరం పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ అజిత వేజండ్ల మాట్లాడుతూ వీరిరువురూ పాత నేరస్తులేనన్నారు. ఇప్పటి వరకు 50 మంది గంజాయి రవాణాదారులను పలు సందర్భాల్లో అరెస్టు చేసినట్లు డీసీపీ తెలిపారు. సమావేశంలో

నేటి నుంచి రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి శిక్షణ

200 మంది మెంటార్ల హాజరు

కొరిటిపాడు(గుంటూరు): ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రాష్ట్ర ప్రభుత్వం పులివెందులలో ఏర్పాటు చేసిన ఐజీజీఏఏఆర్ఎల్(ఇండో జెర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ ఆగ్రో ఎకొలాజికల్ రీసెర్చ్ అండ్ లెర్నింగ్) అకాడమీ కార్యకలాపాలలో భాగంగా ఆదివారం నుంచి మే నెల 6వ తేదీ వరకు ఏడు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా ఎంపిక చేసిన మెంటార్లకు(రైతు శాస్త్రవేత్తలు/అకాడమీ ఇంటర్న్‌లు) రైతు సాధికార సంస్థ శిక్షణ ఇస్తోందని సంస్థ సీనియర్ కన్సల్టెంట్ రాయుడు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుంటూరు నగరంలోని రెవెన్యూ కల్యాణ మండపంలో ఈ శిక్షణ కార్యక్రమం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించే క్రమంలో భాగంగా లోతుగా పరిశోధనలు చేసేందుకు పులివెందులలో గత ఏడాది జులై నెలలో రిసెర్చ్ అండ్ లెర్నింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అందులో భాగంగా ఇటీవల రైతు సాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయంలో గత నాలుగేళ్లుగా పనిచేస్తూ మంచి అనుభవం గడించిన సిబ్బందిని మెంటర్లుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరందిరికీ తమ విధులు, అనుసరించాల్సిన సూత్రాలు, పాటించవలసిన పద్ధతులు తదితర అంశాలపై సంపూర్ణ అవగాహన కల్పించేందుకు 7 రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన సుమారు 200 మందికి పైగా మెంటర్లు ఈ శిక్షణకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

హాయ్ రే హాయ్.. బడికి సెలవులురోయ్!



వేసవి సెలవులంటే విద్యార్థుల ఆనందానికి హద్దులుండవు. మరో రెండు నెలల దాకా పొద్దున్నే నిద్ర కళ్లతో లేచి హడావుడిగా బడికి పరిగెట్టాల్సిన అవసరం ఉండదు. పిల్లలకు అంతకంటే ఆనందం ఇంకేముంటుంది. సోమవారం నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు ఇవ్వడంతో బడి నుంచి ఇళ్లకు వెళ్తూ స్నేహితులతో కలిసి కాగితాలు చింపి ఎగరేస్తూ ఆనందడోలికల్లో మునిగితేలారు. గుంటూరు నగరంలోని రోడ్లపై శనివారం కనిపించిన దృశ్యాలివి.

–సాక్షి ఫొటోగ్రాఫర్, గుంటూరు

ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

కృష్ణలంక(విజయవాడతూర్పు): ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ వృద్ధుడు మృతి చెందాడు. రామచంద్రనగర్‌లోని ఆచార్య రంగా వీధిలో నివాసం ఉంటున్న రాజపుత్ర రూప్‌సింగ్(80) శుక్రవారం బెంజిసర్కిల్‌లో రోడ్డు దాడుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సిండికేట్ Syndicate

ఎ.ఆర్.ఎం బ్రాంచ్, గవర్నర్‌పేట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఫోన్: 8331011695, 0866-2486566, ఇ-మెయిల్ ఐడి: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిర/చరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిర/చరాస్తులు ది తేది 15.05.2023 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు ఋణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 15.05.2023, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్ ఖాతా నెం. 209272434 కు తేది: 12-05-2023, సా॥ 4.30 గం.ల లోపుగా చెల్లించవలెను.

క్రమ సం.	ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయడమైనవి)	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు M/s బాలాజీ కవర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న వారు బలుసు వెంకట నరసమ్మ మరియు కట్టిక నాగమల్లేశ్వరి.	రూ. 38.04 లక్షలు	గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ఎస్.టి.ఆర్. సరోవర్ పొద్దు వెనుక, గుంటూరు [illegible], సమీప డోర్ నెం. 16-17-[illegible], డి.నెం. [illegible] నందు శ్రీమతి కట్టిక నాగమల్లేశ్వరి గారి పేరునగల 200 చ॥గ॥ల ఖాళీ నివాసపు స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 16.00 లక్షలు	రూ. 1.60 లక్షలు
2	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ విజయ రాఘవేంద్ర అగ్రో బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్లు: శ్రీ వై. అచ్చయ్య & శ్రీమతి వై తాంబవతి.	రూ. 451.77 లక్షలు	గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మండలం, నరసరావుపేట రెవెన్యూ జిల్లా, కావూరు గ్రామ పంచాయితీ & గ్రామం, డి.నెం. 466/2, శ్రీ యార్లగడ్డ అచ్చయ్య, తండ్రి: కోటయ్య పేరునగల ఎ. 1.00 సెంట్ల స్థలంలో ఉంచిన ప్లాంట్ & మెషినరీ యూనిట్.	రూ. 13.09 లక్షలు	రూ. 1.31 లక్షలు
3	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ రాఘవేంద్ర కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ యాదం రాఘవేంద్ర రెడ్డి	రూ. 276.13 లక్షలు	ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, మార్టూరు సబ్-రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ & మండలం, జొన్నతాళి గ్రామ పంచాయితీ మరియు గ్రామం, సర్వే నం. 144/5, 8/2బి, 8/1బి, 8/3, 8/4, 144/6 మరియు దర్శి గ్రామ పంచాయితీ, సర్వే నెం. 280/[illegible], ప్లాట్ నెం. 104, సమీప డోర్ నం. 4-77, సేల్‌డీడ్ నం. 2308/2013, తేది 01-11-2013 ప్రకారం శ్రీ యాదం [illegible] పేరునగల 266.66 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 6.00 లక్షలు	రూ. 60,000/-
4	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ లక్ష్మీ నారాయణ కాటన్స్ పార్టనర్-షిప్ సంస్థ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్లు శ్రీ రావి చంద్రయ్య & శ్రీమతి రావి అనిలక్ష్మి.	రూ. 548.67 లక్షలు	గుంటూరు, [illegible], డి.నెం. 1137, 1138, సమీప డోర్ నెం. 19-16-241, డాక్యుమెంట్ నెం. 8118/2012 ప్రకారం శ్రీ [illegible], తండ్రి: [illegible] గారి పేరునగల 1200 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 43.20 లక్షలు	రూ. 4.32 లక్షలు
5	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ సాయి శ్రీ కాటన్ కార్పొరేషన్, శ్రీమతి పాతూరి అనిత కుమారి, భర్త: పి బాపారావు, శ్రీ పాతూరి బాపారావు, తండ్రి: వెంకటేశ్వర్లు.	రూ. 261.97 లక్షలు	గుంటూరు జిల్లా, కాట్రపాడు గ్రామ పంచాయితీ, [illegible] స్కూల్ దగ్గర, సమీప డి.నం. 2-60, డి.నెం. 181, సేల్ డీడ్ 3520/2015, తేది: 21.04.2015 ప్రకారం శ్రీమతి పాతూరి అనిత కుమారి (యజమానురాలు), భర్త: శ్రీ పి. బాపారావు గారి పేరునగల 871.20 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 14.00 లక్షలు	రూ. 1.40 లక్షలు
6	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ విజయసాయి కాటన్ కార్పొరేషన్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ పి. యస్. సురేష్ కుమార్. కమర్షియల్ బ్యాంక్ బకాయి: రూ. 2,71,03,230/-	రూ. 2139.71 లక్షలు	గుంటూరు జిల్లా, నల్లపాడు, [illegible] రోడ్డు, సాయి కృష్ణ సినిమా హాల్ దగ్గరగా, [illegible] నగర్, [illegible] దగ్గర, డి.నెం. 78/1బి, ప్లాట్ నెంలు: 1 నుండి 6, 12 నుండి 16, 20,21,25,27,29,30,31,38,39,40,41, డాక్యుమెంట్ నెం. 3937, తేది 17.07.2009 ప్రకారం శ్రీ పెరుమాళ్ళ [illegible] పేరునగల 4544 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 60.00 లక్షలు	రూ. 6.00 లక్షలు
7	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ సిరి కాటన్ కార్పొరేషన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్లు శ్రీ పెరుమాళ్ళ సాయి సురేష్ కుమార్ & శ్రీమతి పెరుమాళ్ళ జోతి శిరీష.	రూ. 1338.98 లక్షలు	ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, ప్రత్తిపాడు సబ్-డిస్ట్రిక్ట్, [illegible] గ్రామం, పాత డి.నం. 74, క్రొత్త డి.నం. 74/3, డాక్యుమెంట్ నం. 2105/2013, తేది 09.05.2013 ప్రకారం శ్రీ పెరుమాళ్ళ సాయి సురేష్ కుమార్, తండ్రి: పి. పూర్ణచంద్రరావు పేరునగల ఎ. 1.00 సెంట్లు లేదా 4840 చ॥గ॥లు ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 28.00 లక్షలు	రూ. 2.80 లక్షలు
			ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా, సత్తెనపల్లి సబ్ డిస్ట్రిక్ట్ & మండలం, [illegible] గ్రామం, ఎస్ నం. 426, డాక్యుమెంట్ నం. 3861/2012, తేది 28.06.2012 ప్రకారం శ్రీ పెరుమాళ్ళ సాయి సురేష్ కుమార్, తండ్రి: పూర్ణచంద్రరావు పేరునగల 2952.40 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 36.00 లక్షలు	రూ. 3.60 లక్షలు
8	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ శ్రీ సాయి పద్మావతి ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ వి. నాగ పద్మావతి.	రూ. 401.72 లక్షలు	ఆస్తి నెం-1: ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, మార్టూరు ఎస్ఆర్ఓ & మండలం, జొన్నతాళి మరియు దర్శి గ్రామాల పంచాయితీ పరిధులు, జొన్నతాళి గ్రామం నందు గల సర్వే నెంలు. 144/3, 8/2బి, 8/1బి, 8/3, 8/4, 144/6, దర్శి గ్రామం నందు గల సర్వే నెం. 280/3బి, సమీప డోర్ నం. 4-77, డాక్యుమెంట్ నం. 2156/2013 ప్రకారం శ్రీ వణుకూరి నాగిరెడ్డి, తండ్రి: వి. శేషిరెడ్డి గారి పేరునగల 266.66 చ॥గ॥ల విస్తీర్ణంతో ప్లాట్ నెం. 87. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 5.00 లక్షలు	రూ. 50,000/-
			ఆస్తి నెం-2: ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, మార్టూరు మండలం, మార్టూరు సబ్-డిస్ట్రిక్ట్, మార్టూరు గ్రామ పంచాయితీ & గ్రామం, సర్వే నం. 200/6, సమీప డోర్ నం. 9-200, డాక్యుమెంట్ నం. 203/2015 ప్రకారం శ్రీ వణుకూరి నాగిరెడ్డి, తండ్రి: వి. శేషిరెడ్డి గారి పేరునగల 338.80 చ॥గ॥ల స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 3.20 లక్షలు	రూ. 32,000/-
			ఆస్తి నెం-3: ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, మార్టూరు సబ్-డిస్ట్రిక్ట్ & మండలం, మార్టూరు గ్రామ పంచాయితీ & గ్రామం, సర్వే నెం. 200/6, సమీప డోర్ నెం. 9-200, డాక్యుమెంట్ నెం. 206/2015 ప్రకారం శ్రీ వణుకూరి [illegible], తండ్రి: వి. శ్రీ[illegible]రెడ్డి గారి పేరునగల 435.60 చ॥గ॥ల విస్తీర్ణంతో ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.00 లక్షలు	రూ. 40,000/-
9	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ అఖిల అగ్రో ప్రొడక్ట్స్ పార్టనర్లు శ్రీ జంపాని జయలక్ష్మి, శ్రీ జంపాని అనూష, మెస్సర్స్ కెవిఎల్‌ఎస్ గార్మెంట్స్ (తనఖాదారు/హామీదారు), శ్రీ జంపాని కృష్ణబాబు (తనఖాదారు/హామీదారు).	రూ. 2106.88 లక్షలు	ఆస్తి నెం-1: పాత గుంటూరు, బాలాజీనగర్ ఎక్స్‌టెన్షన్, నందివెలుగు రోడ్డు, ఆర్.టి.సి. ఎంప్లాయిస్ ప్లాట్స్ ప్రక్కన, మదర్సా వెనుక (జామియా మిస్బాహుల్‌హుదా), సమీప డోర్ నెం. 15-17-255, డి.నం. 666/3, సేల్‌డీడ్ నం. 3942/2014, తేది. 15-04-2014 ప్రకారం శ్రీ జంపాని కృష్ణబాబు, తండ్రి: [illegible] పేరునగల 429.55 చ॥గ॥లు రెసిడెన్షియల్ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం. ఆస్తి నెం-2: పాత గుంటూరు, బాలాజీనగర్ ఎక్స్‌టెన్షన్, నందివెలుగు రోడ్డు, ఆర్.టి.సి. ఎంప్లాయిస్ ప్రక్కన ప్లాట్స్, మదర్సా వెనుక (జామియా మిస్బాహుల్‌హుదా), సమీప డోర్ నం. 15-17-255, డి.నం. 666/3, సేల్ డీడ్ నం. 3943/2014, తేది. 15-04-2014 ప్రకారం శ్రీ జంపాని కృష్ణబాబు, తండ్రి: [illegible] పేరునగల 429.55 చ॥గ॥లు రెసిడెన్షియల్ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 73.00 లక్షలు (ఆస్తి నెం. 1& 2)	రూ. 7.30 లక్షలు (ఆస్తి నెం. 1& 2)
			ఆస్తి నెం-3: పాత గుంటూరు, బాలాజీనగర్ ఎక్స్‌టెన్షన్, నందివెలుగు రోడ్డు, ఆర్.టి.సి. ఎంప్లాయిస్ ప్లాట్స్ ప్రక్కన, మదర్సా వెనుక (జామియా మిస్బాహుల్‌హుదా), సమీప డోర్ నెం. 15-17-255, డి.నెం. 666/3, సేల్‌డీడ్ నెం. 3944/2014, తేది. 15-04-2014 ప్రకారం శ్రీమతి జంపాని జయలక్ష్మి, భర్త: శ్రీ జంపాని కృష్ణబాబు (సంస్థ యొక్క మేనేజింగ్ పార్టనర్ & హామీదారు) పేరునగల 429.55 చ॥గ॥లు రెసిడెన్షియల్ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం. ఆస్తి నెం-4: పాత గుంటూరు, బాలాజీనగర్ ఎక్స్‌టెన్షన్, నందివెలుగు రోడ్డు, ఆర్.టి.సి. ఎంప్లాయిస్ ప్లాట్స్ ప్రక్కన, మదర్సా వెనుక (జామియా మిస్బాహుల్‌హుదా), సమీప డోర్ నం. 15-17-255, డి.నం. 666/3, సేల్‌డీడ్ నం. 3945/2014, తేది. 15-04-2014 ప్రకారం శ్రీమతి జంపాని జయలక్ష్మి, భర్త: శ్రీ జంపాని కృష్ణబాబు (సంస్థ యొక్క మేనేజింగ్ పార్టనర్ & హామీదారు) పేరునగల 429.55 చ॥గ॥లు రెసిడెన్షియల్ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 73.00 లక్షలు (ఆస్తి నెం. 3& 4)	రూ. 7.30 లక్షలు (ఆస్తి నెం. 3& 4)
10	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ బాలాజీ కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ వణుకూరి శ్రీనివాస రెడ్డి	రూ. 646.73 లక్షలు	గుంటూరు జిల్లా, చిలకలూరిపేట, పురుషోత్తమపట్నం గ్రామం, డి.నెం. 18/1, 18/4, బ్లాక్ నం.10, సమీప డోర్ నం. 10-1, ప్లాట్ నం. 5 విస్తీర్ణం 213.06 చ॥గ॥లు మరియు ప్లాట్ నెం.7 విస్తీర్ణం 283.86 చ॥గ॥లు, లేదా మొత్తం 526.92 చ॥గ॥లు లేదా 440.50 చ॥మీ॥ల ఖాళీ స్థలం సేల్ డీడ్ నం. 1170/2014 ప్రకారం శ్రీ వణుకూరి శ్రీనివాస రెడ్డి, తండ్రి: సాంబిరెడ్డి పేరున గలదు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 8.90 లక్షలు	రూ. 89,000
11	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ నటరాజ కాటన్ మిల్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీమతి ఓరుగంటి మస్తానమ్మ. భర్త: ఓ. నర్సిరెడ్డి	రూ. 411.47 లక్షలు	గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ఫిరంగిపురం సబ్-డిస్ట్రిక్ట్, ఎడ్లపాడు మండలం, [illegible] గ్రామం మరియు పంచాయితీ, డి.నం. 350/2బి, డాక్యుమెంట్ నెం.5282/2016 ప్రకారం శ్రీమతి ఓరుగంటి మస్తానమ్మ గారి పేరునగల ఎ 1.10 సెంట్ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం	రూ. 33.66 లక్షలు	రూ. 3.37 లక్షలు
12	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ అరుణాచల్ కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ చినబోయిన సాంబశివరావు.	రూ. 328.52 లక్షలు	గుంటూరు జిల్లా, [illegible] సబ్ డిస్ట్రిక్ట్, [illegible] గ్రామం మరియు మున్సిపాలిటీ, డి నం. 1053/7ఎ1, సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 5090/2018 ప్రకారం చినబోయిన [illegible] గారి పేరున గల మొత్తం 4622.20 చ॥గ॥లలో 3630 చ॥గ॥లు ఖాళీ భూమి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 102.91 లక్షలు	రూ. 10.30 లక్షలు
13	గుంటూరు మెయిన్ బ్రాంచ్ M/s విజయ దుర్గ పాలిమర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీ డి దుర్గా ప్రసాద్)	రూ. 644.15 లక్షలు	గుంటూరు జిల్లా, [illegible] మండలం, [illegible] గ్రామం, [illegible] రోడ్డు, [illegible] ప్రక్కన, డోర్ నం. 1-666-1 ఎదురు, ఆర్.ఎస్. నం.367/1, 367/2 మరియు 367/4 కన్వర్టెడ్ ల్యాండ్, సేల్ డీడ్ నెం.3819/2008, రెక్టిఫికేషన్ డీడ్ నెం. 7836/2011 ప్రకారం శ్రీ [illegible] పేరున గల ఎ. 1.06 సెంట్లు ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 180.90 లక్షలు	రూ. 18.10 లక్షలు
14	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ సింధూరబలరామ [illegible] కాటన్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్లు శ్రీ దారంపూడి మురళి, శ్రీమతి దారంపూడి పుష్పలత & శ్రీ తోట శ్రీనివాసరావు	రూ. 598.91 లక్షలు	గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-డిస్ట్రిక్ట్, నదింపాలెం గ్రామ పంచాయితీ పరిధి, నదింపాలెం గ్రామం, సుప్రియ ఎన్‌క్లేవ్ ఫేజ్ 2, ప్లాట్ నం. 12, టౌన్ & కంట్రీ ప్లానింగ్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆమోదించిన ప్లాన్ ఎల్.పి నెం. 12/2011/ఆర్‌వీటి, డి.నెం. 2/సి1, 11/ఏ1, 11/ఏ2, 11/ఏ3, 11/బి1, 11/బి2, 11/బి6, సేల్ డీడ్ నం. 4867/2016 ప్రకారం శ్రీ దారంపూడి మురళి పేరునగల 220 చ॥గ॥లు రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.36 లక్షలు	రూ. 43,600/-


క్రమ సం.	ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయడమైనవి)	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
15	గుంటూరు మెయిన్ బ్రాంచ్ శ్రీ సాయి కాటన్ ట్రేడర్స్ ప్రొప్రయిటర్: శ్రీ నల్లబోయిన వెంకటపతి(ఋణగ్రహీత) & నల్లబోయిన అచ్చయ్య(హామీదారు).	రూ. 270.10 లక్షలు	ఆస్తి నెం-1: గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, శ్యామలానగర్ ఎక్స్‌టెన్షన్, రైల్వే భవన్ & నల్లపాడు రైల్వే స్టేషన్ దగ్గర, సమీప డోర్ నెం. 2-14-159/89, డి.నెం. 264/బి, ప్లాట్ నెం.39 నందు నల్లబోయిన అచ్చయ్య, తండ్రి: ఎస్ నరసింహం పేరున గల 200 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 21.90 లక్షలు	రూ. 2.20 లక్షలు
			ఆస్తి నెం-2: గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, శ్యామలానగర్ ఎక్స్‌టెన్షన్, రైల్వే భవన్ మరియు నల్లపాడు రైల్వే స్టేషన్ దగ్గర, సమీప డోర్ నెం. 2-14-159/89, డి.నెం. 264/బి, ప్లాట్ నెం.38 నందు నల్లబోయిన వెంకటపతి, తండ్రి: ఎస్ నరసింహం పేరున గల 200 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 21.60 లక్షలు	రూ. 2.16 లక్షలు
16	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ సాయి వినాయక కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ వల్లపనేని రామాంజనేయులు.	రూ. 356.89 లక్షలు	ఆస్తి నెం. 1: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, పెదపలకలూరు గ్రామం, గోర్లవారిపాలెం గ్రామ పంచాయితీ, డి.నెం. 118/8, సేల్ డీడ్ నెం. 413/2014, తేది 27.01.2014 ప్రకారం శ్రీ వల్లపనేని రామాంజనేయులు(ప్రొప్రయిటర్), తండ్రి: శేషగిరి రావు పేరున గల 264.00 చ॥గ॥ల రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 14.97 లక్షలు	రూ. 1.50 లక్షలు
			ఆస్తి నెం.2: గుంటూరు జిల్లా, [illegible] సబ్-డిస్ట్రిక్ట్, [illegible] గ్రామ పంచాయితీ, [illegible] గ్రామం, డి.నెం. 311, 313, 369/1, సేల్ డీడ్ నెం. 3447/2006, తేది: 07.09.2006 ప్రకారం శ్రీ వల్లపనేని రామాంజనేయులు(ప్రొప్రయిటర్), తండ్రి: శేషగిరిరావు పేరున గల ఎ. 2.65 సెంట్లు (ఎ. 2.25 సెంట్లు+ఎ. 0.40 సెంట్లు) వ్యవసాయేతర భూమి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 118.06 లక్షలు	రూ. 11.81 లక్షలు
17	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ అఖిల కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ జంపాని సత్యనారాయణ, తండ్రి: జె. తాతయ్య	రూ. 572.11 లక్షలు	ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, నదింపాలెం పంచాయితీ మరియు గ్రామం, డి. నెం. 43బిలోని1ఎ, డాక్యుమెంట్ నెంలు. 2819/1988 & 2766/1988 ప్రకారం శ్రీ జంపాని సత్యనారాయణ గారి పేరునగల ఎ. 1.60 సెంట్లు (ఎ.0.79 సెంట్లు+ఎ.0.81 సెంట్లు) ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 97.87 లక్షలు	రూ. 9.79 లక్షలు
			ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు కొత్త మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్లాట్ నెం. 13, డి.నెం. 587/బి2, డాక్యుమెంట్ నెం. 4786/2010 ప్రకారం శ్రీ జంపాని సత్యనారాయణ గారి పేరునగల 81.67 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 5.15 లక్షలు	రూ. 51,500/-
			ఆస్తి నెం-3: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు కొత్త మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్లాట్ నెం. 14, పాత డి.నెం. 587/బి2, [illegible] డి.నెం. 587/బి2, డాక్యుమెంట్ నెం. 6258/2008 ప్రకారం శ్రీ జంపాని సత్యనారాయణ గారి పేరునగల 166.64 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 11.75 లక్షలు	రూ. 1.18 లక్షలు
18	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ పారామౌంట్ ఫుల్ వేర్, ప్రొప్రయిటర్ శ్రీ ధూళిపూడి సాంబశివ రావు మరియు హామీదారు: శ్రీమతి ధూళిపూడి మధురాణి.	రూ. 359.99 లక్షలు	ఆస్తి నెం.1: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, వెంగళాయపాలెం గ్రామ పంచాయితీ, అంకిరెడ్డిపాలెం గ్రామం, కోస్ట్‌లైట్, సేల్ డీడ్ నెం. 10480/2013 ప్రకారం డి సాంబశివరావు గారి పేరునగల ప్లాటు నెంబరు: 27,19 నందు 393 చ॥గ॥లు మరియు ప్లాట్ నెం.18 నందు 220 చ॥గ॥ల రెసిడెన్షియల్ ఖాళీ స్థలం హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 30.34 లక్షలు	రూ. 3.03 లక్షలు
			ఆస్తి నెం.2: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, అంకిరెడ్డిపాలెం, అంకిరెడ్డిపాలెం పోస్టాఫీస్, వెంగళాయపాలెం గ్రామ పంచాయితీ, అంకిరెడ్డిపాలెం గ్రామం, ప్లాట్ నెం.9, డి.నెం. 120/బి2, డాక్యుమెంట్ నెం. 32/2016 ప్రకారం డి సాంబశివరావు గారి పేరునగల 183 చ॥గ॥ల రెసిడెన్షియల్ ఖాళీ స్థలం [illegible]. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 9.08 లక్షలు	రూ. 0.91 లక్షలు
			ఆస్తి నెం.3: గుంటూరు జిల్లా, [illegible] మండలం, [illegible] గ్రామపంచాయితీ, [illegible] దగ్గర, [illegible], డి.నెం. 88/1 2బి, డాక్యుమెంట్ నెం. 1364/2016 ప్రకారం వై. సురేష్ కుమార్ గారి పేరునగల 242.60 చ॥గ॥లు రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 7.86 లక్షలు	రూ. 0.79 లక్షలు
19	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ శ్రీ లక్ష్మీ ప్రసన్న కాటన్ మిల్స్ ప్రొప్రయిటర్ తారుమూరి ఉపేంద్రుడు, తండ్రి: రామమోహనరావు.	రూ. 375.98 లక్షలు	ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గోర్లవారిపాలెం గ్రామ పంచాయితీ, పెదపలకలూరు గ్రామం, డి.నెంలు. 168 & 169/1ఎ, ప్లాట్ నెం. 1, డాక్యుమెంట్ నెం. 4380/2014 ప్రకారం శ్రీ కె. ఉపేంద్రుడు, తండ్రి: రామమోహనరావు పేరునగల 670.55 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం	రూ. 16.00 లక్షలు	రూ. 1.60 లక్షలు
			ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గోర్లవారిపాలెం గ్రామ పంచాయితీ, పెదపలకలూరు గ్రామం, డి.నెంలు. 169/1ఎ, 169/1బి, 185/1ఎ, ప్లాట్ నంలు.12 & 5, డాక్యుమెంట్ నం. 8803/2014 ప్రకారం శ్రీ తారుమూరి ఉపేంద్రుడు, తండ్రి: రామమోహనరావు పేరునగల 862.60 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం	రూ. 24.00 లక్షలు	రూ. 2.40 లక్షలు
			ఆస్తి నెం-3: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, నదింపాలెం గ్రామ పంచాయితీ & గ్రామం, ఫేజ్ 2, ప్లాట్ నంబు. 21, 22 & 23, డి.నంబు. 2/సి1, 11/ఏ1, 11/ఏ2, 11/ఏ3, 11/బి1, 11/బి2, 11/బి6, డాక్యుమెంట్ నెం. 6008/2016 ప్రకారం శ్రీ కె. ఉపేంద్రనాథ్, తండ్రి: రామ మోహనరావు పేరునగల 799.98 చ॥గ॥లు (ప్లాటు 1: 266.66 చ॥గ॥లు + ప్లాటు 2: 266.66 చ॥గ॥లు+ప్లాటు 3: 266.66 చ॥గ॥లు) ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 15.00 లక్షలు	రూ.1.50 లక్షలు
20	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ సవ్యా ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీమతి సురగాని జ్యోతి కుమారి.	రూ. 531.28 లక్షలు	ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా, ఫిరంగిపురం సబ్-డిస్ట్రిక్ట్, [illegible] గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెంలు. 11 నుండి 16, సర్వే నెం. 672/2, సేల్‌డీడ్ నెం. 2161/2013, తేది 18.11.13 ప్రకారం శ్రీ సురగాని [illegible], తండ్రి: శ్రీ వెంకటేశ్వర్లు గారి పేరుగలదు 1326 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 22.00 లక్షలు	రూ. 2.20 లక్షలు
			ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-డిస్ట్రిక్ట్, [illegible] గ్రామం మరియు గ్రామ పంచాయితీ, డి.నెం. 15/1, ప్లాట్ నెం.10, సేల్‌డీడ్ నెం. 2480/2015, తేది 11.06.2015 ప్రకారం శ్రీమతి సురగాని జ్యోతికుమారి గారి పేరుగలదు 484 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ.13.00 లక్షలు	రూ.1.30 లక్షలు
			ఆస్తి నెం-3: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-డిస్ట్రిక్ట్, [illegible] గ్రామం మరియు గ్రామ పంచాయితీ, డి.నెం. 15/1, ప్లాట్ నెం.4, సేల్‌డీడ్ నెం. 2484/2015, తేది 11.06.2015 ప్రకారం శ్రీ సురగాని [illegible] గారి పేరుగలదు 484 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ.13.00 లక్షలు	రూ.1.30 లక్షలు
			ఆస్తి నెం-4: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, [illegible] గ్రామం మరియు గ్రామ పంచాయితీ, డి.నం. 15/1, ప్లాట్ నం.9, సేల్‌డీడ్ నం. 2483/2015, తేది 11.06.2015 ప్రకారం శ్రీ సురగాని [illegible] గారి పేరుగలదు 484 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ.13.00 లక్షలు	రూ.1.30 లక్షలు
21	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ లక్ష్మీ కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీమతి కె. లావణ్య, భర్త: కె. విశ్వనాథం.	రూ. 542.37 లక్షలు	ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మండలం మరియు సబ్-డిస్ట్రిక్ట్, [illegible] గ్రామ పంచాయితీ, కావూరు గ్రామం, డి.నెం. 573/ఏ3, 463/ఎ & 461/ఎ, సేల్‌డీడ్ నం.5774/2015 ప్రకారం [illegible] కాశీవిశ్వనాధం పేరునగల 192 చ॥గ॥ల రెసిడెన్షియల్ ప్లాట్ నెం. 47. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 3.46 లక్షలు	రూ. 34,600/-
			ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట సబ్-డిస్ట్రిక్ట్ మరియు చిలకలూరిపేట మండలం, [illegible] గ్రామ పంచాయితీ, కావూరు గ్రామం, డి.నెం. 573/ఏ3, 463/ఎ & 461/ఎ, సేల్‌డీడ్ నెం.5777/2015 ప్రకారం శ్రీ [illegible] కాశీవిశ్వనాధం పేరునగల 193 చ॥గ॥ల విస్తీర్ణంతో రెసిడెన్షియల్ ప్లాట్ నెం. 48 [illegible]. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 3.48 లక్షలు	రూ. 34,800/-
			ఆస్తి నెం-3: గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట సబ్-డిస్ట్రిక్ట్ మరియు చిలకలూరిపేట మండలం, [illegible] గ్రామ పంచాయితీ, కావూరు గ్రామం, డి.నెం. 573/ఏ3, 463/ఎ & 461/ఎ, సేల్‌డీడ్ నెం.5769/2015 ప్రకారం శ్రీ [illegible] కాశీవిశ్వనాధం పేరునగల 191 చ॥గ॥ల విస్తీర్ణంతో రెసిడెన్షియల్ ప్లాట్ నెం. 46 [illegible]. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 3.44 లక్షలు	రూ. 34,400/-
			ఆస్తి నెం-4: గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట సబ్-డిస్ట్రిక్ట్ మరియు చిలకలూరిపేట మండలం, [illegible] గ్రామ పంచాయితీ, కావూరు గ్రామం, డి.నం. 573/ఏ3, 463/ఎ & 461/ఎ, సేల్‌డీడ్ నం.5770/2015 ప్రకారం శ్రీ [illegible] కాశీవిశ్వనాధం పేరునగల 190 చ॥గ॥ల విస్తీర్ణంతో రెసిడెన్షియల్ ప్లాట్ నెం. 45 [illegible]. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 3.42 లక్షలు	రూ. 34,200/-
22	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ సాయి కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ పురిమెట్ల సుబ్బారావు.	రూ. 477.85 లక్షలు	ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, వెంగళాయపాలెం గ్రామ పంచాయితీ, అంకిరెడ్డిపాలెం గ్రామం, ప్లాట్ నెం.71, డి. నెం. 1104, సేల్ డీడ్ నెం.3863/2015 ప్రకారం శ్రీ పురిమెట్ల సుబ్బారావు, తండ్రి: [illegible] పేరున గల 211 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 8.00 లక్షలు	రూ. 80,000/-
			ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, ఆయమ్‌సి పరిధి, ఏటుకూరు గ్రామపంచాయితీ, ప్లాట్ నం.66, డి. నం. 249/2ఎ, 249/2బి, 249/1 & 249/2బి, సేల్ డీడ్ నెం.7770/2014 ప్రకారం శ్రీ పురిమెట్ల సుబ్బారావు, తండ్రి: పి. [illegible] పేరునగల 214 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ 11.00 లక్షలు	రూ 1.10 లక్షలు
			ఆస్తి నెం-3: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, కొత్త ఆయమ్‌సి పరిధి, ఏటుకూరు గ్రామపంచాయితీ, ప్లాట్ నం.67, డి. నం. 249/2ఎ, 249/2బి, 249/1 & 249/2బి, సేల్ డీడ్ నెం.4403/2014 ప్రకారం శ్రీమతి పురిమెట్ల సుజాత, భర్త: పి.సుబ్బారావు పేరునగల 225.89 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ 11.00 లక్షలు	రూ 1.10 లక్షలు
			ఆస్తి నెం-4: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, వెంగళాయ పాలెం గ్రామపంచాయితీ, అంకిరెడ్డిపాలెం గ్రామం, ప్లాట్ నం.70, డి. నం. 1104, సేల్ డీడ్ నెం.3862/2015 ప్రకారం శ్రీ పురిమెట్ల సుబ్బారావు, తండ్రి: [illegible] పేరునగల 211 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ.8.00 లక్షలు	రూ. 80,000/-
			ఆస్తి నెం-5: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-డిస్ట్రిక్ట్, ఏటుకూరు గ్రామపంచాయితీ, ప్లాట్ నెంబు.57 & 68 భాగం, పాత డి. నెం.1, కొత్త డి. నెం.11, సేల్ డీడ్ నెం. 1929/2006 ప్రకారం, శ్రీ పురిమెట్ల [illegible] & శ్రీ పురిమెట్ల [illegible] పేరునగల 200 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ 3.40 లక్షలు	రూ. 34,000/-

ఆస్తి తనిఖీ తేది & సమయం: 08.05.2023, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింకును రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ విజయవాడ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695, 0866-2486566. రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్, విజయవాడ వారి కలెక్షన్ అకౌంట్ నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0006682 కు తేది: 12-05-2023, సా॥ 4.30 గం.ల లోపుగా చెల్లించవలెను.

తేది: 24.04.2023, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

చిరుతిళ్లతో అనారోగ్యం

- చిన్నవయస్సులోనే గ్యాస్ట్రబుల్ సమస్యలు
- జంక్ ఫుడ్స్‌తో పొంచి ఉన్న జబ్బులు



గుంటూరు మెడికల్

● గుంటూరు నగరానికి చెందిన ఇంటర్ విద్యార్థి కొంతకాలంగా కళాశాల క్యాంటిన్‌లో ఫాస్ట్‌ఫుడ్స్ తింటూ ఇంటి భోజనం పక్కన పడేశాడు. ఇటీవల కాలంలో రక్తపు విరోచనాలు అవడంతో చికిత్స కోసం జీజీహెచ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులను సంప్రదించాడు. వైద్యులు పరీక్షలు చేసి ఫాస్ట్‌ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం ద్వారా రక్తపు విరోచనాలు అవుతున్నట్లు నిర్ధారించి చికిత్స చేసి పంపించారు.

● గుంటూరు నగరానికి చెందిన పదో తరగతి విద్యార్థిని పరీక్షల సమయంలో తీవ్రమైన కడుపు నొప్పి సమస్యతో గుంటూరు జీజీహెచ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులను సంప్రదించింది. వైద్యులు విద్యార్థినికి వైద్య పరీక్షలు చేసి కౌన్సిలింగ్ చేయగా, పరీక్షల ఒత్తిడి, సరైన ఆహారం సక్రమంగా తీసుకోకపోవడం మూడు సార్లు ఆసుపత్రికి చికిత్స కోసం వెళ్లినట్లు నిర్ధారణలో తేలింది. విద్యార్థినికి, తల్లిదండ్రులకు గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు కౌన్సిలింగ్ చేసి సకాలంలో సరైన ఆహారం తీసుకోవాలంటూ సూచించి చికిత్స అందించారు.

ఇలా ఎంతో మంది విద్యార్థులు, చిన్నారులు సైతం ఫాస్ట్‌ఫుడ్స్‌కు అలవాటు పడి రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. సకాలంలో వ్యాధులను గుర్తించి చికిత్స అందించని పక్షంలో తీవ్రంగా అరోగ్యం పాడయ్యే ప్రమాదం ఉంది.

పిల్లలకు చిరుతిళ్లపై ఉన్న ఇష్టం మాటల్లో చెప్పలేనిది. స్కూల్‌కు వెళ్లాలంటే ఏదో ఒకటి కొని పిస్తే తప్పా బడికి వెళ్లమని మారం చేస్తారు. ఇంటర్‌వెల్ సమయంలో తప్పనిసరిగా చిరుతిండ్లు కొనుక్కునేందుకు డబ్బులు ఇవ్వాల్సిందే. కంప్యూటర్ కాలంలో పిల్లల చిరుతిళ్లు సైతం మారిపోయాయి. ఒకప్పుడు చాక్లెట్, బిస్కెట్, వేరుశనగ ఉండలు, జీడీలు, పుల్ల ఐస్‌తోపాటుగా జామ, రేగిపండు లాంటి సీజనల్ పండ్లు పిల్లలను తినేవారు. పాఠశాలల వద్ద పిల్లల తినుబండారాలు అమ్మే దుకాణాల్లో సైతం ఇవి అమ్మేవారు. నేడు పరిస్థితి మారిపోయింది. రంగుల రంగుల ప్యాకెట్స్‌లో జంక్ ఫుడ్స్‌ను దండలుగా వేలాడిదీసి పిల్లలను ఆకర్షించేలా షాపుల వద్ద పెడుతున్నారు. రంగుల ప్యాకెట్లతో తియ్యటి విషం ఉంటుందని, వాటిని తింటే రోగాలు వస్తాయని తెలియక చిన్నారులు వాటిని తిరి వ్యాధుల బారిన పడుతున్నారు. తల్లిదండ్రులు పిల్లల తిండి విషయంలో ఒకింత శ్రద్ధ చూపించని పక్షంలో తీవ్ర అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

జిల్లాలో వెయ్యికి పైగా షాపులు

జిల్లాలో చిరుతిళ్ల విక్రయాలు చేసే దుకాణాలు వెయ్యి పైగా ఉన్నాయి. తయారీ దుకాణాలు 100 వరకు ఉన్నాయి. కేవలం ఒక్క గుంటూరు నగరం లోనే 40 హోల్‌సేల్ షాపులు ఉండగా రిటైల్ షాపులు 100 వరకు ఉన్నాయి. వీటిల్లో ఫుడ్‌సేఫ్టీ కంట్రోల్ అధికారుల వద్ద అనుమతులు తీసుకుని నిబంధనల ప్రకారం విక్రయాలు చేసేవారి సంఖ్య 100కు మించి ఉండదు. కొందరు వ్యాపారులు అధిక లాభాల కోసం నాసిరకం బియ్యం, గోధుమ, మైదా, శనగపిండి, పామాయిల్‌తో ఇళ్ల లోనే చిరుతిళ్లు తయారు చేస్తూ నిబంధనలకు తిలోదకాలు ఇస్తున్నారు. ఇలాంటి ఆహారం తినడం ద్వారా పిల్లలు చిన్న వయస్సులోనే గ్యాస్ సంబంధిత సమస్యలతో వైద్యులను సంప్రదిస్తున్నారు.

చిన్న వయస్సులో వ్యాధులకు కారణాలు

పిల్లలు ఎక్కువగా పిజ్జా, బర్గర్లు, న్యూడిల్స్, కుర్‌కురేలు వంటి ఫాస్ట్‌ఫుడ్స్ తినడం వల్లల పిల్లల శరీరాల్లో చెడు కొలెస్ట్రాల్ పెరిగిపోయి వ్యాధుల బారిన పడుతున్నారు. పాఠశాలల్లో ఇళ్ల వద్ద వారికి వ్యాయామం లేకపోవడం, చదువుల ర్యాంకుల కోసం పిల్లలపై విపరీతమైన ఒత్తిడి చేయడం, పరీక్షలంటే పిల్లల్లో తీవ్ర ఆందోళన ఉండటం వల్ల గ్యాస్ సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయి. ఐదేళ్ల నుంచి 17ఏళ్ల మధ్య వారు ఎక్కువగా వ్యాధుల బారిన పడుతున్నారు.

లక్షణాలు

ఫాస్ట్‌ఫుడ్స్ వల్ల వ్యాధుల బారిన పడిన వారిలో తేపులు ఎక్కువగా రావడం, అల్సర్లు ఏర్పడడం, లూజు మోషన్స్, రక్తపు విరోచనాలు వంటి లక్షణాలు ఉంటున్నాయి.

బాధితుల వివరాలు

గుంటూరు జీజీహెచ్‌లో 2021లో 480 మంది, 2022లో 744 మంది, 2023లో 900 మంది ఐదేళ్ల నుంచి 17 ఏళ్లలోపు వారు ఫాస్ట్‌ఫుడ్ తిని వివిధ రకాల అనారోగ్య సమస్యలతో గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్య విభాగంలో చికిత్స పొందారు.

రోగాల బారిన బాల్యం



జంక్‌ఫుడ్స్ వల్ల పిల్లల్లో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఎక్కువగా జీర్ణకోశ సంబంధిత సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఎక్కువసార్లు కాచిన వంటనూనెతో పిల్లల చిరుతిండ్లు తయారు చేయటం వల్ల జీర్ణసంబంధిత సమస్యలు వస్తున్నాయి. బాల్యంలోనే స్థూలకాయం బారిన పడుతున్నారు. ఒక్కసారి తింటే వారానికి సరిపడా ఉప్పు పిల్లల శరీరంలోకి వెళ్ళిపోతుంది. చిన్నవయస్సులోనే బీపీ, షుగర్‌లకు కూడా జంక్‌ఫుడ్సే కారణం. రక్తహీనత, పోషకాహార లోపం ఏర్పడతాయి.

– డాక్టర్ షేక్ నాగూర్‌బాషా, గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్

అన్నదాతలకు అండగా ప్రభుత్వం

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని



మార్కెట్ కమిటీ సాధారణ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట: అన్నదాతలకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి రజిని మాట్లాడుతూ అన్నదాతలకు పంటసాగుకు ముందే విత్తనాలు, ఎరువులు అందజేస్తున్న ప్రభుత్వం తమదని చెప్పారు. రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందించటమేకాకుండా పల్లె ముంగిట రైతు భరోసా కేంద్రాలు నెలకొల్పి అన్నదాతలకు అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పక్షపాతిగా ప్రజల్లో ముద్ర వేసుకున్నారని వెల్లడించారు. గత టీడీపీ ప్రభుత్వంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే సకాలంలో పరిహారం చెల్లించకుండా కాలయాపన చేసేవారని విమర్శించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక రైతు కుటుంబాలకు చెందినవారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా పరిహారం సొమ్ము జమ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న స్ఫూర్తితో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండలి సభ్యులు చిత్తశుద్ధితో రైతులకు సేవలు అందించాలని సూచించారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ విగ్రహం ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మానుకొండ వీరారెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, యార్డు డైరెక్టర్లు షేక్ అబ్దుల్ గని, పమిడి శైలజ, బండారు దాసు, దావల రత్నకుమారి, గుడికందుల వెంకటరత్నం, జాష్టి పార్వతి, దేవరకొండ నాగేశ్వరరావు, మెట్టు రమాదేవి, గోరంట్ల బాపారావు, కోయలమూడి అరుణ, పెరుమాళ్ల సత్యనారాయణ, సింగరేసు పోలయ్య, తోట గీత పాల్గొన్నారు.

ముందస్తు ప్రణాళికతో పాఠ్య పుస్తక పంపిణీ

- పాఠశాలలు తెరిచే ముందుగానే మండలాలకు పుస్తకాలు
- ఉమ్మడి గుంటూరు జిల్లాకు చేరిన 10.14 లక్షల పుస్తకాలు
- మండల కేంద్రాలకు ఆర్టీసీ కార్గో బస్సుల ద్వారా పంపిణీ ప్రారంభం
- స్వయంగా ప్రారంభించిన ఆర్జేడీ సుబ్బారావు, డీఈఓ శైలజ



ఆర్టీసీ కార్గో బస్సుకు జెండా ఊపుతున్న ఆర్జేడీ సుబ్బారావు, డీఈఓ శైలజ, వజ్రబాబు, సురేష్‌బాబు

గుంటూరుఎడ్యుకేషన్: ప్రభుత్వ పాఠశాలలను పున: ప్రారంభించే ముందుగానే విద్యార్థులకు అవసరమైన పాఠ్య పుస్తకాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తున్నట్లు పాఠశాల విద్య ఆర్జేడీ వీఎస్ సుబ్బారావు చెప్పారు. శనివారం గుంటూరు అమరావతి రోడ్డులోని ప్రభుత్వ పాఠ్య పుస్త గోదాము నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మండలాలకు ఆర్టీసీ కార్గో బస్సుల ద్వారా పాఠ్య పుస్తకాల పంపిణీని డీఈవో పి.శైలజతో కలిసి ఆయన ప్రారంభించారు. ఆర్జేడీ సుబ్బారావు మాట్లాడుతూ వచ్చే విద్యాసంవత్సరానికి ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠశాలలు తెరువకముందుగానే మండల స్టాక్ పాయింట్లకు పాఠ్య పుస్తకాలను చేరవేస్తున్నట్లు చెప్పారు. డీఈవో పి.శైలజ మాట్లాడుతూ పాఠ్య పుస్తకాలతో పాటు వర్క్‌బుక్స్, సెమిస్టర్ పుస్తకాలను పూర్తిస్థాయిలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యాసంవత్సరం ముగిసే నాటికి మరుసటి విద్యా సంవత్సరానికి అవసరమైన పుస్తకాలను ముద్రించి జిల్లాకు పంపినట్లు తెలిపారు. ప్రతి రోజూ జిల్లా గోదాముకు వచ్చిన పుస్తకాలను మండలాలకు పంపుతామని తెలిపారు. జిల్లా పాఠ్య పుస్తక మేనేజర్ వి.వజ్రబాబు మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పాఠశాలలకు అవసరమైన 39 లక్షల మేరకు పాఠ్య పుస్తకాలకు ప్రభుత్వాని ఇండెంట్ పంపినట్లు చెప్పారు. ఇందులో మొదటి విడతలో 11.52 లక్షల పుస్తకాలకు గాను ఇప్పటి వరకు 10.14 లక్షల పుస్తకాలు వచ్చాయని, వాటిలో ప్రతి రోజూ ఆర్టీసీ కార్గో ద్వారా మండలాలకు పంపుతామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఏటీఎం (కమర్షియల్) సురేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

బండలాగుడు పోటీల్లో పల్నాడు ఎడ్ల సత్తా

- నాలుగు పళ్ల విభాగంలో మాచవరం ఎడ్లకు ప్రథమ స్థానం
- ఆరుపళ్ల విభాగంలో ప్రథమస్థానంలో దొండపాడు ఎడ్లు



ఆరుపళ్ల విభాగంలో బండ లాగుతున్న ఎడ్లు

మాచవరం: కొత్తపాలెంలో నీలకంఠేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న తెలుగురాష్ట్రాల స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన బండ లాగుడు పోటీల్లో నాలుగు పళ్ల విభాగంలో పల్నాడు జిల్లా మాచవరం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన గుదె రామారావు ఎడ్లు 5040 అడుగుల దూరాన్ని లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. తెలంగాణ రాష్ట్రం రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన కొప్పుల హేమలతా శ్రీనివాసరెడ్డి, పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన తోలుచూరి శ్రీకాంత్‌యాదవ్‌కు చెందిన కంబైన్డ్ ఎడ్లు 4422 అడుగులు లాగి రెండవ స్థానంలో నిలిచాయి. గూడవల్లి లక్ష్మీదీక్షితా చౌదరి (కొండబాలవారిపాలెం, కాకుమాను మండలం) ఎడ్లు 4260 అడుగులు, గౌతుకట్ల వీరాంజినేయులు (మార్టూరు, బాపట్ల జిల్లా) ఎడ్లు 4179 అడుగులు, సూరబోయిన తిరుపతయ్య (జీసీ అగ్రహారం, ప్రకాశం జిల్లా), తోమలపాకుల నరేష్ (నాగులపాడు, గుంటూరు జిల్లా) కంబైన్డ్ ఎడ్ల జత 4097.9 అడుగులు, జొన్నలగడ్డ దేవ తాతారావు(తెంపల్లి, గన్నవరం, కృష్ణా జిల్లా) ఎడ్లు 3821 అడుగులు, యామిని రామారావు చౌదరి (కొత్తపాలెం, మాచవరం మండలం) ఎడ్లు 3805.2 అడుగులు దూరాన్ని వరుస స్థానాల్లో నిలిచి, బహుమతులు అందుకున్నాయి.

ఆరు పళ్ల విభాగంలో ...

ఆరు పళ్ల విభాగంలో యర్రం రాజశేఖర్ యశ్వంత్ (దొండపాడు, నర్సరావుపేట మండలం) 4654.7 అడుగుల దూరాన్ని లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. శాఖమూరి విజయ్ పవన్ కుమార్ (పాలడుగు, మేడికొండూరు మండలం) మేడా వంశీరెడ్డి (బలసింగాయ పల్లె, కడప) కంబైన్డ్ ఎడ్ల జత 4500 అడుగులు లాగి రెండవ స్థానం, జక్కుల వెంకటేశ్వర్లు (హుజూర్‌నగర్, తెలంగాణ) ఎడ్లు 4250 అడుగులు, మోపర్తి నవీన్‌కుమార్ (తక్కెళ్లపాడు, పెదకాకాని మండలం) మాంటూరి విశ్వేశ్వరరావు (నందిగామ, సత్తెనపల్లి) కంబైన్డ్ ఎడ్లు 4250 అడుగులు లాగి మూడు, నాలుగు బహుమతులు సమానంగా దక్కించుకున్నాయి. సుఖవాసి సతీష్‌బాబు (రేపల్లె, బాపట్ల జిల్లా), కె.ప్రభాకర్‌రెడ్డి (4170 అడుగులు లాగి ఐదో స్థానంలో, మోటమర్రి రమేష్ నందిని (పిన్నెల్లి) ఎడ్లు 3586.4 అడుగులు లాగి ఆరవ స్థానంలో నిలిచాయి.

హత్యకేసులో ముగ్గురికి జీవిత ఖైదు

రెంటచింతల: రెంటచింతలలో జరిగిన ఓ మహిళ హత్య కేసులో నిందితులైన ముగ్గురికి జీవిత ఖైదు విధిస్తూ గురజాల 10వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి జి.వెంకటేశ్వర్లు శనివారం తీర్పు ఇచ్చారు. ఎస్ఐ సయ్యద్ షమీర్ బాషా తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన కుందురు చిన్నపురెడ్డి ఏర్పాటు చేసుకున్న నర్సరీకి సంబంధించి ప్రభుత్వం మంజూరు చేసిన రాయితీ నగదు విషయంలో ఆయన సమీప బంధువు రాయ ప్రతాపరెడ్డిల మధ్య వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో 2015 జూలై 31న చిన్నపురెడ్డి భార్య బాల నక్షత్రమ్మను ప్రతాపరెడ్డి, ఆయన కుమారుడు ప్రమోదరెడ్డి, భార్య అన్నమ్మ, కలిసి హత్య చేసినట్లు అప్పట్లో కేసు నమోదు చేశారు. ఈ కేసులోని ముగ్గురు నిందితులకు గురజాల 10వ అదనపు జిల్లా కోర్టు జడ్జి జీవిత ఖైదుతోపాటు ఒక్కొక్కరికి రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. అప్పటి గురజాల రూరల్ సీఐ అలహరి శ్రీనివాస్ విచారణాధికారిగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బారెడ్డి నాగిరెడ్డి వ్యవహరించారని ఎస్ఐ తెలిపారు.

నాట్కో కేంద్రంలో ఉపశమన కేంద్రం ప్రారంభం



గుంటూరుమెడికల్: గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి నాట్కో క్యాన్సర్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటర్వెన్షన్ పెయిన్ మేనేజ్‌మెంట్ విభాగాన్ని శనివారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి ప్రారంభించారు. క్యాన్సర్ చివరి దశలో ఉన్న రోగులకు ఉపశమన చికిత్స అందించేందుకు మత్తు వైద్యుల సహాయంతో ఈ విభాగం పనిచేస్తుందని క్యాన్సర్ వైద్య విభాగాధిపతి డాక్టర్ గిరిజవోలు దుర్గాప్రసాద్ తెలిపారు. మత్తు వైద్యులకు మంగళగిరి ఏయిమ్స్‌లో ప్రత్యేక శిక్షణ సైతం ఇప్పిస్తున్నట్లు వెల్లడించారు. గుంటూరు వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రకళ, మత్తు వైద్య విభాగాధిపతి డాక్టర్ బి.వి షుమహేష్ బాబు, డాక్టర్ పోలయ్య, హెడ్ నర్సు ఆవుల విజయ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా ఎడ్ల బలప్రదర్శన పోటీలు



దాచేపల్లి: స్థానిక వీర్లంకమ్మ తల్లి కొలుపుల తిరునాళ్ల సందర్భంగా తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఎడ్ల బల ప్రదర్శన పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. శనివారం జరిగిన ఆరుపళ్ల విభాగంలో వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన శాఖమూరి విజయ్‌పవన్‌కుమార్ ఎడ్ల జత నిర్ణీత సమయంలో 5708 అడుగుల దూరం బండను లాగి విజేతగా నిలిచింది. దొండపాడుకు చెందిన యర్రం రాజశేఖర్ యశ్వంత్ ఎడ్ల జత, హుజూర్‌నగర్‌కు చెందిన జక్కుల చిన వెంకటేశ్వర్లు యాదవ్ ఎడ్ల జత 5500 అడుగుల దూరం బండను లాగి 2వ స్థానంలో నిలిచాయి. వేటపాలెంకు చెందిన ఆర్‌కె బుల్స్ ఎడ్ల జత 5486 అడుగుల దూరం బండను లాగి 3వ స్థానంలో, రేపల్లెకు చెందిన సుకవాసి సోమేష్‌బాబు ఎడ్ల జత 5017 అడుగుల దూరం బండను లాగి 4వ స్థానంలో, గాజులపాలెంకు చెందిన ఒంగోలు సతీష్‌నాయుడు, యశ్వంత్‌నాయుడు సంయుక్త ఎడ్ల జత 4650 అడుగుల దూరం బండను లాగి 5వ స్థానంలో నిలిచాయి. పోటీలకు న్యాయనిర్ణేతగా దుర్గి శ్రీనివాసరావు వ్యవహరించారు. విజేతలైన ఎడ్ల జతకు నగదు, షీల్డ్‌ను దాతలు బహూకరించారు.

జగనన్నే మా భవిష్యత్..మా నమ్మకం

మంత్రి మేరుగ నాగార్జున



వేమూరు మార్కెట్ యార్డులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

వేమూరు: రాష్ట్రంలో జగనన్నే మా భవిష్యత్, జగనన్నే మా నమ్మకం కార్యక్రమం దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోని లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో విజయవంతమైందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. వేమూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోటీ నలభై ఐదు లక్షల కుటుంబాలు జగనన్నే వెంట మేము ఉన్నామని భరోసా ఇచ్చారు. కోటీ పది లక్షలు మిస్‌డ్ కాల్ చేశారు. ఏడు లక్షలు మంది మిలటరీ పని చేయడం జరిగిందన్నారు. వేమూరు నియోజకవర్గంలో 86 వేల 147 ఇళ్లు ఉన్నాయి, వాటిలో 77 వేల 750 ఇళ్లు గ్రామ సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు సందర్శించారని తెలిపారు. నియోజక వర్గంలో 90.26 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన ఇళ్ల వద్దకు వెళ్లడం జరుగుతుందన్నారు. వేమూరు నియోజకవర్గంలో 62 వేల 646 మిస్‌డ్ కాల్ ఇవ్వడం జరిగిందని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చంద్రబాబు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నాడని, అలాగే మాట్లాడితే సహించే లేదని హెచ్చరించారు. ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోరుకుంటున్నారని చెప్పారు. చంద్రబాబు నాయుడు కుయుక్తులు, కుట్రలు జగన్‌మోహన్‌రెడ్డి రథ చక్రాలు కింద నలిగి పోతాయని ఆయన హెచ్చరించారు. 2014 నుంచి 2019 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు చేసిన వాగ్దానాలు నెరవేర్చకపోవడంతో మహిళలు, రైతులు అప్పుల ఊబిలో కురుకుపోయారని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు వల్ల రాష్ట్రంలో రైతులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో చందోలు డేవిడ్ విజయకుమార్, బొల్లిముంత ఏడుకొండలు, ఎంపీపీ యల్లమాటి మోహన్, కోగంటి లవకుమార్, గాజుల మోహన్, విష్ణుమొలకల వెంకటరెడ్డియ్య, దాది సుబ్బారావు, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు దిగ్విజయం

- రాష్ట్రంలో సంక్షేమ పాలనకే ప్రజల మద్దతు
- పారదర్శక, సంస్కరణల స్ఫూర్తితోనే ప్రజల వద్దకు
- 1.45 కోట్ల కుటుంబాలు సర్వేలో పాల్గొంటే 1.10 కోట్ల కుటుంబాల నుంచి మిస్డ్ కాల్ అందుకున్నాం
- దేశ చరిత్రలో జరిగిన తొలి మెగా సర్వే ఇది
- రాజకీయాల నుంచి పారిపోయిన పిరికిపంద రజనీకాంత్
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



సత్తెనపల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: భారతదేశ రాజకీయ చరిత్రలో ఎన్నడూ జరగని రీతిలో 1.45 కోట్ల కుటుంబాలు 'జగన్నే మా భవిష్యత్తు .. మా నమ్మకం నువ్వే జగన్' సర్వే కార్యక్రమంలో పాల్గొనగా 1.10 కోట్ల కుటుంబాల నుంచి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మద్దతుగా మిస్డ్ కాల్ అందుకున్నామని, నేటితో 'జగనన్నే మా భవిష్యత్తు .. మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం ముగిసిందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. ప్రజారంజకమైన పాలనకు, సంస్కరణలు, సంక్షేమ విధానాలకే ప్రజల మద్దతును ఈ సర్వే ద్వారా తెలియజేశారన్నారు. ఇంటి వద్దకే సంక్షేమాన్ని, పరిపాలనను అందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితోనే ప్రజల వద్దకు వెళ్లామని వివరించారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో జరిగిన ఈ భారీ కార్యక్రమంలో 7 లక్షల మంది గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు చిత్తశుద్ధితో పాల్గొన్నారన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో 98,635 కుటుంబాలకుగాను 90,099 కుటుంబాలను (91.35శాతం) సందర్శించామని, 76,975 మిస్డ్ కాల్స్ ద్వారా ప్రజల అపూర్వ స్పందన తెలియజేశారన్నారు. ఎన్టీఆర్ శతజయంతి కార్యక్రమంలో పాల్గొని చంద్రబాబు నాయుడును ప్రశంసిస్తూ మాట్లాడిన రజనీకాంత్ అంశంలో మంత్రి అంబటి స్పందిస్తూ రజనీకాంత్ రాజకీయాల నుంచి పారిపోయిన ఓ పిరికిపంద అన్నారు. రాజకీయాల్లోకి వస్తానని చెప్పి, వచ్చి ప్రజాక్షేత్రంలో పాల్గొనకుండా పారిపోయాడన్నారు. అలాంటి వ్యక్తి నటన గురించి మాట్లాడేలే తప్ప రాజకీయాల గురించి మాట్లాడే అర్హత లేదని చురకలంటించారు. చంద్రబాబు నాయుడుని పొగిడేందుకే ఎన్టీఆర్ శతజయంతి కార్యక్రమంలో రజనీకాంత్ పాల్గొనడం దురదృష్టకరమన్నారు. సమావేశంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరరావు నాయక్, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్‌లు కొణతం స్వాతి, రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, పులిబండ్ల అశోక్, మేడం ప్రవీణ్‌రెడ్డి, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుకా జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులపై సానుకూల దృక్పథం ఉండటం విశేషం

- యాభై మందికి త్రిచక్ర మోటారు సైకిళ్లను అందజేసిన దాత వెంకటరెడ్డి అభినందనీయుడు
- మోటారు వాహనాల పంపిణీలో జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డి, దాత వెంకటరెడ్డి



దివ్యాంగులకు మూడుచక్రాల బళ్లను అందజేస్తున్న కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డి, దాత

నరసరావుపేట: దివ్యాంగుల పట్ల సానుకూల దృక్పథంతో ముందుకు వచ్చి త్రిచక్ర మోటార్ సైకిళ్లను వీర్కో కంపెనీస్ అధినేత నందిగల వెంకట్‌రెడ్డి అందజేయడం గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. శనివారం స్థానిక భువనచంద్రటౌన్ హాలులో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన వీర్కో కంపెనీ అధినేత సౌజన్యంతో త్రిచక్ర మోటార్ సైకిళ్లను లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల కోసం శాసనసభ్యులు గోపిరెడ్డి చేసిన కృషితో వీర్కో కంపెనీ ముందుకు వచ్చి దివ్యాంగుల అవసరాలను తీర్చడం గొప్ప విషయం అన్నారు. సుమారు రూ.కోటి విలువ చేసే 50 త్రి చక్ర వాహనాలను అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందజేసే మరో 10 వాహనాలను త్వరలో అందిస్తామన్నారు. దివ్యాంగుల పట్ల సానుకూల దృక్పథం చూపించిన విర్కో కంపెనీ చైర్మన్ ఎండీ వెంకటరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. శాసనసభ్యులు గోపిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కేసానుపల్లి గ్రామానికి చెందిన వెంకటరెడ్డి హైదరాబాదులో వీర్కో ఫార్మాస్యూటికల్ కంపెనీ నిర్వహిస్తున్నారని, అది సుమారుగా రూ.4వేలకోట్ల టర్నోవర్‌తో నడుస్తుందన్నారు. కార్పొరేట్ సంస్థలకు ఉండే కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ ఫండ్స్(సీఎస్ఆర్)లో రూ.50లక్షలను నియోజకవర్గానికి అందించటం గొప్ప విషయమన్నారు. గతంలో కూడా అనేక శ్మశానవాటికలు, పాఠశాలలు, కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్‌ల అభివృద్ధికి నిధులు అందజేశారన్నారు. తాను కోరిన వెంటనే దివ్యాంగులకు నిధులు కేటాయించారన్నారు. నియోజకవర్గంలో ఎంతోమంది వికలాగులు తమకు వాహనాలు కావాలని దరఖాస్తు చేసుకుంటున్నారని, వారిలో ఇప్పుడు తొంబైశాతం అంగవైకల్యంలో ఉన్నవారికి వాహనాలు అందించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గానికి పది వాహనాల చొప్పున 175 నియోజకవర్గాలకు మోటార్ వాహనాలు అందించటం గొప్ప విషయమన్నారు. అనంతరం ప్రతి వికలాంగుడికి వాహనంతో పాటు వాహన పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి.వినాయకం, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారిణి సువార్త, వీర్కో కంపెనీ మేనేజింగ్ డాక్టర్ నంది గల వెంకటరెడ్డి, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఆషా బేగం ఖాజావలి, పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు పదముత్తం చిట్టిబాబు, ఆర్‌టీఓ పరంధామరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా దివ్యాంగుల విభాగ అధ్యక్షుడు కర్నాటి కృష్ణమూర్తి, యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు పడాల శివారెడ్డి, ముదిరాజు కార్పొరేషన్ డైరెక్టర్ ఇయం.స్వామి, ఐఎంఎ అధ్యక్షుడు ఏవీవీ రామలింగారెడ్డి, డాక్టర్ సర్వసతీ, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్‌ఫోన్లు అందజేత



బాధితునికి మొబైల్‌ఫోన్‌ను అప్పగిస్తున్న ఐజీ పాలరాజు, చిత్రంలో ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, ఏఎస్పీలు

నగరంపాలెం: సంవత్సరాల తరబడిగా దొరకని మొబైల్‌ఫోన్లను గుర్తించి, తిరిగి బాధితులకు అప్పగించడం అభినందనీయమని గుంటూరు రేంజ్ ఐజీ జి.పాలరాజు అన్నారు. గత కొద్ది నెలలుగా జిల్లాలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితుల సౌకర్యార్థం జిల్లా పోలీస్ వాట్సాప్ నంబర్ 86888 31574ను అందు బాటులోకి తీసుకొచ్చిన విషయం విధితమే.. ఈ క్రమంలో శనివారం ఫోన్లు పోగొట్టుకున్న 30 మందికి మొబైల్‌ఫోన్లను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐజీ అందించారు. ఐజీ మాట్లాడుతూ సెల్‌ఫోన్లను పోగొట్టుకున్న బాధితులైన ప్రతి ఒక్కరూ వాట్సాప్ నంబర్‌ను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ ఏడాది జనవరిలో ప్రారంభించిన వాట్సాప్ నంబర్, పనిచేసే తీరుతెన్నులు, ఇప్పటివరకు బాధితులకు ఫోన్లను అప్పగించిన విధానం, తదితర విషయాలను జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్ హఫీజ్ ఐజీ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఏఎస్పీలు కె.సుప్రజ (పరిపాలన), శ్రీనివాసరావు (క్రైం), ఎస్‌బీ సీఐలు బి.నరసింహారావు, శ్రీనివాసరావు, ఆర్ఐలు థామస్‌రెడ్డి, రాజారావు, రాఘవ, ఐటీ కోర్ ఎస్ఐ డి.వెంకటకృష్ణ పాల్గొన్నారు.

పోరంకి చైతన్య కాలేజీ వద్ద ఆందోళన

వాణి మృతితో ఉద్రిక్తత



మృతి చెందిన వాణి (ఫైల్)



కాలేజీ వద్ద ఆందోళన చేస్తున్న బంధువులు, విద్యార్థి సంఘాలు

పెనమలూరు: శ్రీచైతన్య కాలేజీలో ఇంటర్ విద్యార్థిని జగన్నాథం వాణి (17) మృతి చెందిన ఘటనపై కాలేజీ వద్ద ఆమె బంధువులు, విద్యార్థి సంఘాలు శనివారం ఆందోళన చేశారు. గుంటూరు జిల్లా ఫిరంగిపురం ప్రకాశం పంతులు నగర్‌కు చెందిన జగన్నాథం వాణి పోరంకి శ్రీచైతన్య కాలేజీలో ఇంటర్ రెండవ సంవత్సరం బైపీసీ చదువుతోంది. ఇంటర్ ఫలితాల్లో మొదటి సంవత్సరం ఒక సబ్జెక్ట్‌లో ఫెయిలయింది. శుక్రవారం ఉదయం కాలేజీ హాస్టల్‌లో సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకుని మృతి చెందింది. ఈ ఘటనపై పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. వాణి మరణానికి యాజమాన్యమే కారణమని ఆరోపిస్తూ వాణి తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థి సంఘాల నేతలు ఆందోళన చేశారు. కాలేజీ ప్రిన్సిపాల్, యాజమాన్యాన్ని విచారించి తగిన న్యాయం చేయాలని మృతురాలి తండ్రి జగన్నాథం శ్రీను కోరారు. పెనమలూరు సీఐ ఎం.కిషోర్‌బాబు మాట్లాడుతూ తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన సద్దుమణిగింది.

సాక్షి పల్నాడు

ఆదివారం । 30 । ఏప్రిల్ । 2023



ఈవీఎం గోడౌన్ల తనిఖీ


గుంటూరు వెస్ట్: స్థానిక ఆర్డీఓ కార్యాలయ ఆవరణలోని ఈవీఎంలను భద్రపరచిన గోడౌన్లను డీఆర్వో చంద్రశేఖరరావు శనివారం పరిశీలించారు.



నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: మార్కెట్‌యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.2000, గరిష్ట ధర రూ.4.400, మోడల్ ధర రూ.,3000 వరకు పలికింది.

కరోనా @ జీరో



గుంటూరు మెడికల్: జిల్లా వ్యాప్తంగా శనివారం కరోనా పాజిటివ్ కేసులు ఒక్కటి కూడా నమోదు లేదు. జిల్లాలో ఎక్కడా కరోనా మరణాలు సంభవించలేదు.

న్యూస్‌రీల్

మే 15లోపు అక్రిడిటేషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

గుంటూరువెస్ట్: ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న పాత్రికేయులు, న్యూస్ ఏజన్సీలు, ఫ్రీలాన్స్, వెటరన్ జర్నలిస్టులు 2023-24 సంవత్సరానికి సంబంధించి (రెండు సంవత్సరాలు) అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మే 15 తేదీలోపు దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన అక్రిడిటేషన్ కార్డులకు సంబంధించి జీఓ నెంబర్ 38 విడుదల చేసిందన్నారు. పాత్రికేయులు వివరాలతోపాటు యాజమాన్యాలు ఇచ్చే సిఫార్సు లేఖ, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, కావల్సిన వివరాలతో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. అప్‌లోడ్ చేసిన వివరాలను స్థానిక బ్రాడీపేటలోని జిల్లా సమాచార పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో అందించాలన్నారు.

చీరాలలో పర్యటించిన పరిపాలన న్యాయమూర్తి



చీరాల: ఉమ్మడి ప్రకాశం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి డాక్టర్ కె.మన్మథరావు చీరాలలో శనివారం పర్యటించారు. రామాపురం తీరం వద్ద గల అతిథి గృహంలో బసచేయగా ఆయనను బాపట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, ఆర్డీవో సరోజినిలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు మొక్కలను అందజేసి స్వాగతించారు. అనంతరం ఆయన జిల్లా అధికారులతో న్యాయపరమైన సమస్యలు గురించి చర్చించారు.

సబ్‌జైల్‌ను తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి

గురజాల: సబ్‌జైల్‌ను సీనియర్ సివిల్ జడ్జి బి.ఎల్.వి శేషాద్రి శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, 10వ అదనపు జిల్లా జడ్జి జి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు తనిఖీ చేశారు. సీనియర్ సివిల్ జడ్జి సబ్‌జైల్‌లో ఖైదీల వసతులు, వారికి అందించే ఆహారం, వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఉచితంగా న్యాయ సలహాలు అందించేందుకు ఒక న్యాయవాది అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పర్యాటకుల భద్రతే పోలీసుల లక్ష్యం

ఎస్పీ వకుల్ జిందాల్



చీరాల: పర్యాటకుల భద్రతే పోలీసుల లక్ష్యం అని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పేర్కొన్నారు. వేటపాలెం మండలం రామాపురం బీచ్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న టూరిస్ట్ పోలీస్ ఔట్‌పోస్టును ఎస్పీ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ జిందాల్ మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాలు, పుణ్య క్షేత్రాలకు వచ్చే ప్రజల భద్రతే లక్ష్యంగా ప్రభుత్వం టూరిస్ట్ పోలీస్ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తుందని చెప్పారు. అందులో భాగంగా చీరాల సమీపంలో గల రామాపురం బీచ్ వద్ద ఔట్‌పోస్ట్ నిర్మించారని తెలిపారు. అంతే కాకుండా బీచ్ పరిసరాలపై పటిష్ఠ నిఘా ఉంచడానికి వాచ్ టవర్స్ ఏర్పాటు చేస్తున్నామని, వీటిని త్వరలో ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో చీరాల డీఎస్పీ పీ. శ్రీకాంత్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్, చీరాల రూరల్ సీఐ ఎ.మల్లికార్జునరావు, చీరాల రూరల్ ఎస్సై జనార్దన్ పాల్గొన్నారు.

ఒకే మాట.. ఐఐటీ బాట

జేఈఈ మెయిన్స్ ప్రతిభావంతుల గళం

- అడ్వాన్స్‌డ్‌లో టాప్ ర్యాంకు సాధనే లక్ష్యంగా ముందుకు
- కంప్యూటర్ సైన్స్‌కే మొదటి ప్రాధాన్యత ఇచ్చిన ర్యాంకర్లు
- అందరి చాయిస్ ముంబై ఐఐటీనే
- వివిధ కేటగిరీల్లో 100లోపు మెరుగైన ర్యాంకులు

దేశంలోని ఐఐటీ, ఎన్‌ఐటీల్లో ప్రవేశానికై నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో విద్యార్థులు సత్తా చాటారు. శనివారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ రెండో సెషన్ ఫలితాల్లో భారతస్థాయిలో పోటీపడి అత్యుత్తమ ర్యాంకులు కైవసం చేసుకున్న విద్యార్థులు జూన్ 4న జరగనున్న అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించారు. ప్రతిభే కొలమానంగా శ్రమించిన విద్యార్థులు అడ్వాన్స్‌డ్‌లో మెరుగైన ర్యాంకులను కైవసం చేసుకుంటామనే ఆత్మ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాగా జేఈఈ మెయిన్స్‌లో వివిధ కేటగిరీల్లో 100లోపు ర్యాంకులను సాధించిన విద్యార్థుల్లో ఎక్కువ మంది చాయిస్ ముంబై ఐఐటీపైనే ఉండగా, అదీ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ కావడం విశేషం. ప్రతిభావంతుల మాట్లోనే..

–గుంటూరు ఎడ్యుకేషన్

ముంబై ఐఐటీలో సీటు సాధిస్తా



మా స్వస్థలం వినుకొండ. తల్లిదండ్రులు సువర్ణలత, కిరణ్ వరప్రకాష్ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. ఐఐటీలో సీటు సాధించాలనే లక్ష్యంతో ఆరో తరగతి నుంచే ఐఐటీ ఫౌండేషన్‌లో శిక్షణ పొందా. సీనియర్ ఇంటర్‌లో 952 మార్కులు వచ్చాయి. రోజుకు 12 గంటల పాటు చదివా. అడ్వాన్స్‌డ్‌లో అర్హత సాధించి, ముంబై ఐఐటీలో సీఎస్‌ఈలో సీటు సాధిస్తా.

– ఎ.మౌర్య నందన్, 3వ ర్యాంకు

రోజూ 12 గంటల పాటు చదివా



మా స్వస్థలం ప్రకాశం జిల్లా మార్కాపురం. ప్రస్తుతం గుంటూరులోనే ఉంటున్నాం. నాన్న శ్రీనివాసరెడ్డి వ్యవసాయం చేస్తారు. అమ్మ అనురాధ గృహిణి. సీనియర్ ఇంటర్‌లో 971 మార్కులు సాధించా. ఐఐటీలో చదవాలనే లక్ష్యంతో కాలేజీలో ఇచ్చిన ప్రణాళిక ప్రకారం రోజుకు 12 గంటల పాటు చదివా.

– యక్కంటి మణీందర్ రెడ్డి, 6వ ర్యాంకు

ఒత్తిడి లేకుండా సన్నద్ధమయ్యా



మా స్వస్థలం తణుకు. ఐఐటీలో చదవాలనే ఆశయాన్ని ఏర్పరచుకోవడంతో ఆరో తరగతి నుంచి గుంటూరు వచ్చి ఇక్కడ ఐఐటీ ఫౌండేషన్ శిక్షణ పొందుతున్నా. నాన్న రవి ఎలక్ట్రీషియన్‌గా శ్రమిస్తూ నన్ను చదివిస్తున్నారు. సీనియర్ ఇంటర్‌లో 966 మార్కులు సాధించా. చదవాల్సిన పాఠ్యాంశాలు ఎక్కువగా ఉన్నప్పటికీ ఒత్తిడికి లోను కాకుండా చదివా.

–పెందుర్తి నిశ్చల్ సుభాష్, 7వ ర్యాంకు

సీఈవో కావాలనేదే లక్ష్యం



కంపెనీకి సీఈవో కావాలనేది నా లక్ష్యం. ప్రకాశం జిల్లా జి.అగ్రహారం మా స్వస్థలం. నాన్న ఏడుకొండలు వ్యవసాయం చేస్తారు. అమ్మ అరుణ గృహిణి. సీనియర్ ఇంటర్‌లో 975 మార్కులు వచ్చాయి. ఐఐటీలో చదివిన తరువాత ప్రముఖ కంపెనీకి సీఈవోగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తా.

–తాణికొండ బాల కోటయ్య, 8వ ర్యాంకు

ముంబై ఐఐటీలో సీటు సాధిస్తా



మా స్వస్థలం అనంతపురం. నాన్న ఇర్రిస్వామి వ్యవసాయం చేస్తున్నారు. అమ్మ సుధారాణి గృహిణి. ఆరో తరగతి నుంచి ఐఐటీ ఫౌండేషన్ శిక్షణతో జేఈఈ మెయిన్స్‌కు హాజరయ్యాను. అడ్వాన్స్‌డ్‌లో మెరుగైన ర్యాంకు సాధన ద్వారా ముంబై ఐఐటీలో చదవాలనే లక్ష్యంతో ఉన్నా.

–సీహెచ్ కుందన్‌సాయి, 9వ ర్యాంకు

నాన్న ఆశయం కోసం!



మా స్వస్థలం వైజాగ్. నాన్న చిన్నప్పలనాయుడు వ్యవసాయం చేస్తూ చదివిస్తున్నారు. నన్ను ఇంజినీర్‌గా చూడాలనేది నాన్న ఆశయం. ఐఐటీలో చదివించాలని ఆర్థికంగా భారమైనప్పటికీ ఆరో తరగతి నుంచే గుంటూరులో ఉంచి చదివిస్తున్నారు. ముంబై ఐఐటీలో సీఎస్‌ఈలో సీటు సాధించాలనే లక్ష్యంతో ఉన్నా.

– కాళ్ల లక్ష్మీసూర్య, 14వ ర్యాంకు

బీటెక్ తరువాత ఎమ్మెస్ చేస్తా



మా స్వస్థలం చిలకలూరిపేట. నాన్న హనుమంతరావు రైతు. అమ్మ కళావతి వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఉద్యోగం చేస్తున్నారు. అడ్వాన్స్‌డ్‌లో టాప్ ర్యాంకు కైవసం చేసుకుని ముంబై ఐఐటీలో సీఎస్‌ఈలో సీటు సాధిస్తా. బీటెక్ తరువాత ఎంఐటీలో ఎంఎస్ చదవాలనే లక్ష్యంతో ఉన్నా.

– అడ్డగడ్డ వెంకట శివరాం, 95వ ర్యాంకు (ఓపెన్ కేటగిరీ)



సత్తెనపల్లిలోని వావిలాల స్మృతివనంలో వావిలాల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్సీ మాణిక్యవరప్రసాద్

నిత్య స్మరణీయుడు వావిలాల

- గోపాలకృష్ణయ్యను స్మరించుకోవడం మన బాధ్యత
- ఆయన కీర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం
- వర్ధంతి, జయంతి ప్రతి ఏడాదీ నిర్వహిస్తాం
- జలవనరుల శాఖ మంత్రి అంబటి

సత్తెనపల్లి: పల్నాడు ముఖద్వారమైన సత్తెనపల్లి గడ్డలో నడయాడిన వావిలాల స్ఫూర్తిని స్మరించుకోవడం మన బాధ్యతని, ఆయన కీర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రతి ఏడాది ఆయన వర్ధంతి, జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని జిల్లా వనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ శాసనసభ్యుడు వావిలాల గోపాలకృష్ణయ్య 20వ వర్ధంతి కార్యక్రమం పట్టణంలోని వావిలాల స్మృతి వనంలో వావిలాల మనవడు మన్నవ సోడేకర్ అధ్యక్షతన శనివారం జరిగింది. మంత్రి అంబటి మాట్లాడుతూ ఒక వడ్డెర గ్రామికుడు సత్తెన్న నిర్మించిన సత్తెనపల్లి గడ్డలో, మరో మహానుభావుడు వావిలాల గోపాలకృష్ణయ్య నడయాడిన నేలపై వారి ఇరువురి కీర్తి ప్రతిష్టలను చాటి చెప్పేలా మనం కార్యక్రమాలు నిర్వహించుకోవల్సిన అవసరం ఉందన్నారు.

నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ వావిలాల జీవితం ఆదర్శమన్నారు. నిత్యం రాజకీయాలతోనే కాకుండా ప్రజలతో మమేకమయ్యే సామాజిక చైతన్య కార్యక్రమాలను నిర్వహించడంలో మంత్రి అంబటి ముందుంటారన్నారు. మాజీ మంత్రి, గుంటూరు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాదరావు మాట్లాడుతూ వావిలాల గోపాలకృష్ణయ్య జీవన విధానం చాలా నిరాడంబరంగా ఉండేదని, ఆయన జీవిత చరిత్రను, ఆయన స్ఫూర్తిని నేటి విద్యార్థులకు తెలియజెప్పాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ మాట్లాడుతూ బ్రిటీష్ వారి సమయంలో పశువులను అడవుల్లో తోలి మేపుకున్నందుకు పుల్లరి అనే పన్ను వేశారని, దానికి వ్యతిరేకంగా కూడా వావిలాల పోరాడారని గుర్తు చేశారు. నాగార్జున సాగర్ నిర్మాణంలోనూ, మద్యపాన నిషేధ ఉద్యమంలోనూ, జాతీయస్థాయిలో మహాత్మా గాంధీ పిలుపునిచ్చిన అన్ని ఉద్యమాల్లో ఇక్కడ వావిలాల ముందుండి నడిపించడం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ముందుగా వావిలాల విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ డాక్టర్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ గజ్జల నాగభూషణ్ రెడ్డి, పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీత హసంతి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెండెం బాబురావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చలంచర్ల సాంబశివరావు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ నాగూర్ మీరాన్, రమావత్ కోటేశ్వరావు నాయక్, బాసు లింగారెడ్డి, అచ్యుత శివప్రసాద్, సహారా మౌలాలి పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్'కు విశేష స్పందన

ప్రభుత్వ విప్ పీఆర్కే



మాచర్ల: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు భారీగా మద్దతు తెలిపినట్లు వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 7 నుంచి శనివారం వరకు నిర్వహించిన సర్వేలో 1.45 కోట్ల కుటుంబాలు సర్వేలో పాల్గొన్నట్లు చెప్పారు. 1.01 కోట్ల మంది జగన్‌కు మద్దతు పలుకుతూ మిస్డ్ కాల్ ఇచ్చారని వివరించారు. మద్దతు స్వచ్ఛందంగా రావటం గర్వకారణమన్నారు. దేశ చరిత్రలో ఒక రాజకీయ పార్టీ క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి అద్భుతమైన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతోందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో మెగా సర్వే నిర్వహిస్తూ తమవంతు కృషి చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో జగనన్న పథకాలకు మద్దతు పలకాలన్నారు. మాచర్ల నియోజక వర్గంలో 84 శాతం కుటుంబాలను తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోగా విశేష ఆదరణ చూపుతున్నారని ప్రభుత్వ విప్ పీఆర్కే పేర్కొన్నారు.

క్షేత్రస్థాయికి 'ఫ్యామిలీ డాక్టర్'

సమీక్షలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శివశంకర్

నరసరావుపేట: పల్నాడు జిల్లాలో ప్రభుత్వం ద్వారా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ విధానం గ్రామాల్లోని క్షేత్ర స్థాయి వరకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాలులో జిల్లా, మండల, మెడికల్ ఆఫీసర్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ విధానం అమలు అవుతున్న 39 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఏఎన్ఎం యాప్ అప్‌లోడ్ చేసుకోవాల్సిన సచివాలయాల్లో కార్యక్రమం త్వరగా పూర్తి చేయించాలని ఆదేశించారు. డయాబెటీస్, హైపర్‌టెన్షన్ పరీక్షలను ఎంత మందికి నిర్వహించారని ప్రశ్నించారు. ఎంఎల్‌హెచ్‌పీలు అందరూ యాప్‌లో ప్రతీరోజు అప్‌లోడ్ చేయాలన్నారు. అన్నీ ప్రాంతాల్లో వైద్య విధానాలు పేద ప్రజలు అందరికీ చేరువ కావాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం నెరవేరాలంటే వైద్య శాఖ అధికారులంత సామాజిక సేవ భావనలో పని చేయాలని పిలుపు నిచ్చారు. ఆడపిల్లలు, యువతులు, మహిళల్లో గర్భవతులు, బాలింతలు రక్తహీనత శాతం తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వారు తగినంత పౌష్టికాహారం స్వీకరించేలా కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వమే పౌష్టికాహారం అందిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

రైతన్నా.. త్వరపడన్నా..

వ్యవసాయాన్ని పండుగ చేసేందుకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రైతన్నకు అడుగడుగునా అండగా నిలుస్తోంది. ఇందులో భాగంగా సాగు అవసరాలకు వినియోగించుకునేందుకు వైఎస్సార్ రైతు భరోసా- పీఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తోంది. దీంతో ఏటా రూ. 13,500 నగదు అందజేస్తుంది. అయితే అర్హత కలిగి.. పథకం వర్తించని వారుంటే ఈ ఒక్కరోజులోగా దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకు సంబంధిత ధ్రువ పత్రాలతో రైతు భరోసా కేంద్రాల్లో (ఆర్బీకే) సంప్రదించాలని ప్రభుత్వం సూచించింది.

- అర్హత ఉండి వైఎస్సార్ రైతు భరోసా- పీఎం కిసాన్ అందని రైతులకు అవకాశం
- నేటితో ముగుస్తున్న గడువు
- పల్నాడు జిల్లాలో నాలుగు విడతల్లో 2.66 లక్షల మందికి లబ్ధి
- రైతులకు రూ.1,357 కోట్లు పంపిణీ



కంటిపూడి సమీపంలో పొలంలో అరక తోలుతున్న రైతు

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

అర్హత ఉండి వైఎస్సార్ రైతుభరోసా-పీఎం కిసాన్ పెట్టుబడి సాయం అందని రైతులు ఉంటే ఆదివారంలోగా దరఖాస్తు చేసుకోవాలి. రైతు భరోసా కేంద్రాల్లో వీఏఏలను సంప్రదిస్తే మీ ధ్రువపత్రాలను చూసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. అలాగే పీఎం కిసాన్ రాని వారు కూడా ఆన్‌లైన్‌లో రైతులే స్వతహాగా దరఖాస్తు చేసుకోవచ్చు. సమయం తక్కువగా ఉన్నందున అర్హులు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలి.

– ఐ.మురళీ, జిల్లా వ్యవసాయాధికారి, పల్నాడు

సత్తెనపల్లి: వ్యవసాయంలో సాగు ఖర్చులు ఏటేటా పెరిగిపోతుండటంతో రైతులు సాగుకు వెనకడుగు వేసే పరిస్థితి నెలకొనడంతో వారికి అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వివిధ రకాల పథకాలు, సబ్సిడీలు, సేవలు అమలు చేస్తోంది. ఇందులో భాగంగా కర్షకులకు వెన్నుదన్నుగా నిలిచేందుకు జగనన్న ప్రభుత్వం వైఎస్సార్ రైతు భరోసా పథకానికి శ్రీకారం చుట్టింది . ప్రతి సంవత్సరం రైతులకు వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ ద్వారా రూ .13,500 నగదు పెట్టుబడి సాయంగా మూడు విడతల్లో అందిస్తుంది. ఇప్పటికే నాలుగు విడతలుగా సొమ్ము అందజేసింది. అయితే ఇప్పటికీ కొందరు అర్హత కలిగిన రైతులకు వివిధ కారణాలు, సాంకేతిక సమస్యలతో పథకం వర్తించడం లేదు. అర్హులందరికీ అందజేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. వారందరికీ వర్తించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఇందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పురమాయించింది. దీంతో ఈ నెలాఖరు లోపు అన్ని అర్హతలుండి పెట్టుబడి సాయం అందనివారు తమ గ్రామ వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించింది.

అర్హులకు అవకాశం...

- వైఎస్సార్ రైతు భరోసా పథకానికి ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు గడువు ఇచ్చింది.భూ యజమాని మరణించి ఉంటే నామిని దరఖాస్తు చేసుకునేందుకు, అలాగే నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా, పట్టాదారు పాస్‌పుస్తకం నకళ్లతో పాటు ఫోన్ నెంబర్‌తో వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించాలి. రేషన్ కార్డ్‌ను యూనిట్‌గా తీసుకొని కుటుంబంలో ఒక్కరికి మాత్రమే ఈ పథకం వర్తింపజేస్తారు. లబ్ధిపొందుతున్న వారు మృతి చెందితే మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా జతచేయాలి. పొలం కలిగిన భార్య, భర్తలు చనిపోతే ఆ పొలానికి కుటుంబీకుల్లో ఎవరో ఒకరి ఆధార్ నెంబర్‌ను తహసీల్దార్‌ను కలిసి అనుసంధానించుకోవాలి.
- పీఎం కిసాన్ పథకానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. రైతు భరోసా కేంద్రాల్లోని వీఏఏలు, మీసేవ, సీఎస్‌సీ కేంద్రాల్లో, రైతులు నేరుగా ఆన్‌లైన్‌లో తగిన ధ్రువ పత్రాలు జతచేసి దరఖాస్తు చేసుకుంటే మండల అధికారి లాగిన్‌కు చేరుతుంది. వెంటనే సంబంధిత రైతులకు అధికారులు సమాచారం ఇవ్వగానే బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం లేదా ఆర్ఓఆర్ అందజేయాలి. పీఎం కిసాన్ పొందాలంటే తప్పని సరిగా రైతు పేరిట పొలం ఆన్‌లైన్‌లో ఉండాలి.వైఎస్సార్ రైతు భరోసాకు మాత్రం యజమాని చనిపోతే నామిని అయిన భార్యకు ఇస్తారు.

వైఎస్సార్ రైతు భరోసా పంపిణీ ఇలా....

- మొదటి విడత పంట వేసే ముందు మే నెలలో రూ.7,500
- రెండో విడత రబీ అవసరాల కోసం అక్టోబర్ నెలలో రూ.4,000
- మూడో విడత ధాన్యం ఇంటికి చేరే వేళ, రైతులకు సంక్రాంతి సందర్భంగా జనవరిలో రూ.2,000
- పల్నాడు జిల్లా వ్యాప్తంగా నాల్గు విడతల్లో కలిపి 2.66 లక్షల మంది రైతులకు రూ.1,357 కోట్లు పంపిణీ చేశారు.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

పల్నాడు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 94906 19395 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పెదకూరపాడు	రూ. 565/-	నరసరావుపేట	రూ. 735/-
గురజాల	రూ. 920/-	వినుకొండ	రూ. 1,075/-
మాచెర్ల	రూ.1,095/-	సత్తెనపల్లి	రూ. 950/-
చిలకలూరిపేట	రూ. 980/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

అమరావతి శిల్పాలు ఎంపికపై హర్షం



అమరావతి: ప్రపంచ స్థాయి సాంస్కృతిక కళారూపాల ప్రదర్శనకు అమరావతి బౌద్ధ శిల్పాలు ఎంపికైనట్లు పర్యాటక శాఖ ఆర్కియాలజీ విభాగం అధికారి స్వామినాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమరావతి హెరిటేజ్ మ్యూజియం నుంచి ఐదు, గుంటూరు ఆర్కిలాజికల్ మ్యూజియం నుంచి ఒకటి ప్రదర్శనకు ఎంపిక చేసినట్లు చెప్పారు. మరో రెండు రోజులలో అమరావతి హెరిటేజ్ సెంటర్ నుంచి ఢిల్లీ జాతీయ మ్యూజియానికి తరలించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది జూలై 17వ తేదీ నుంచి డిసెంబర్ 13 వరకు న్యూయార్క్ మెట్రో పాలిటిన్ మ్యూజియంలో, డిసెంబరు 22 నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ 14వ తేదీ వరకు దక్షిణ కొరియాలోని నేషనల్ మ్యూజియం ఆఫ్ కొరియాలో ప్రదర్శన ఉంటుందని చెప్పారు. ఎంపికపై ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, ధాన్యకటక బుద్ధ విహార ట్రస్టు చైర్మన్ వావిలాల సుబ్బారావు, ఎంపీపీ మేకల హనుమంత రావు, మాజీ ఎంపీపీ వెంపా జ్వాలా లక్ష్మీ నరసింహారావు హర్షం వ్యక్తం చేశారు.

ఈ ఏడాది వెటర్నరీ పాలిటెక్నిక్ తరగతులు

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

రొంపిచర్ల: ఈ విద్యా సంవత్సరం నుంచే సంతగుడిపాడు గ్రామంలో వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల తరగతులు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలోని సంతగుడిపాడులో ఏర్పాటు చేయనున్న వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల తాత్కాలిక భవనాలను ఎస్వీ యూనివర్సిటీ అధికారులతో కలసి శనివారం పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళాశాలను ప్రారంభించనుండగా, కస్తూరిబా పాఠశాల్లోని కొన్ని భవనాలను, బాలికల హాస్టల్‌గాను, ప్రభుత్వ ఆయుష్ వైద్యశాలను విద్యార్థుల హాస్టల్ గాను నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. తాత్కాలిక భవనాలను పరిశీలించిన ఎస్వీ యూనివర్సిటీ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత నాలుగు వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేశారన్నారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వెటర్నరీ పాలిటెక్నిక్ చేసిన వారికి మూగజీవాలకు వైద్య సేవలు అందించటంతో పాటు సచివాలయాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. సొంతంగా మూగజీవాలకు వైద్యసేవలు అందించి ఉపాధి పొందవచ్చు అన్నారు. కస్తూరిబా గాంధీ పాఠశాలకు వెళ్లిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిని ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రవి, డీన్ వీరబ్రహ్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తుల రామకృష్ణ, సీహెచ్ ఆంజనేయరెడ్డి, సుబ్బారెడ్డి, రాజేష్, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.



ఎస్వీ యూనివర్సిటీ అధికారులతో కలసి భవనాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

జేఈఈ మెయిన్స్‌లో ఆక్స్‌ఫర్డ్ విట్ విద్యార్థుల ప్రతిభ

నరసరావుపేట: జేఈఈ మెయిన్స్ జాతీయస్థాయి పరీక్షలో జిల్లాను నంబర్ వన్ స్థానంలో నిలిపిన ఆక్స్‌ఫర్డ్ విట్ అకాడమి యాజమాన్యం, విద్యార్థులను జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అభినందించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఆహ్వానం మేరకు జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులు కలెక్టర్‌ను కలిశారు. జేఈఈ మెయిన్ ఫలితాలలో జిల్లా ఫస్ట్ సాధించిన ఎస్‌డీ అఫ్రోజ్ 99.88 పర్సంటైల్, జిల్లా సెకండ్ సాధించిన జే శైలేష్ 99.73, ఎం.కార్తికేశ్వర్‌నాథ్ 99.12, కె.శైలేష్ 99.12 సాధించారు. జిల్లా కలెక్టర్ వీరిని అభినందించారు. తమ విద్యార్థులు 90 పర్సంటైల్ కన్నా పైగా 29 మంది విద్యార్థులు సాధించారని కళాశాల డైరెక్టర్స్ రాజారెడ్డి, డి.శ్రీనివాసరావు, కె.సాంబశివరావు, రంగారావు తెలిపారు. అలాగే ప్రకాష్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని కలసి తమ విద్యార్థులు సాధించిన ప్రగతిని వివరించారు. వారందరినీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభినందిస్తూ భవిష్యత్‌లో కూడా ఇదేవిధమైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

బీపీ, షుగర్ సర్వేలను సకాలంలో పూర్తి చేయాలి



పెదకూరపాడులో ఫ్యామిలీ డాక్టర్ రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శివశంకర్

పెదకూరపాడు: బీపీ, షుగర్ సర్వేల వందశాతం పూర్తి చేయాలని లేకుంటే శాఖ పరమైన చర్యలు తప్పవని పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ హెచ్చరించారు. శనివారం పెదకూరపాడు-1 ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ వైఎస్సార్ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. బీపీ, షుగర్ సర్వేలో 83 శాతం పూర్తి చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వేను వంద శాతం పూర్తి చేయాలని, మే ఒకటో తేదీ నాటికి 90శాతం పూర్తి చేయాలని కోరారు. వలంటీర్లు, పంచాయతీ సిబ్బంది సహకరించడం లేదని వైద్య సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఆన్‌లైన్‌లో సమాచారం పొందుపరిచే సమయంలో సాంకేతిక పరమైన సమస్యలు వస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఆ సమయంలో ప్రత్యేక రిజిస్టార్‌లో సమాచారం పొందుపర్చాలని కలెక్టర్ శివశంకర్ సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో ఎస్.రాజకుమారి, తహసీల్దార్ క్షమారాణి, ఎంపీడీఓ నరసింహారావు, 75 త్యాళ్ళూరు వైద్యాధికారి వెలుగొండరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ బేగం పాల్గొన్నారు.

విధులు సమర్థంగా నిర్వహించాలి

- బాధితులతో మర్యాదగా మెలగండి
- గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టండి
- జిల్లా నేర సమీక్షలో రేంజ్ ఐజీ పాలరాజు

నగరంపాలెం(గుంటూరు పశ్చిమ): ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని గుంటూరు రేంజ్ ఐజీ జి.పాలరాజు ఆదేశించారు. జిల్లాలోని పోలీస్‌స్టేషన్ (పీఎస్)లకు వచ్చే బాధితులను చిరునవ్వుతో పలకరించాలని సూచించారు. ఫిర్యాదిదారులకు రిసెప్షన్‌లో తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని స్పష్టం చేశారు. శనివారం నగరంపాలెం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని స్పందన హాల్‌లో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐజీకి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలకగా పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందన స్వీకరించారు. పోక్సో యాక్ట్, రోడ్డు ప్రమాదాలు, చోరీలు, అదృశ్యాలు, మహిళలకు సంబంధించి నేరాలపై ఐజీ ఆరా తీశారు. ప్రమాదాల నియంత్రణకు, స్వల్ప, దీర్ఘ కాల పెండింగ్ కేసులను ఛేదించేందుకు అనుసరించాల్సిన ఆధునాతనమైన పద్ధతులను వివరించారు. ఐజీ మాట్లాడుతూ అనేక బాధలతో ఫిర్యాదిదారులు పీఎస్‌ల్లో ఫిర్యాదు చేసేందుకు వస్తుంటారని, అటువంటి వారితో మంచిగా మాట్లాడాలని చెప్పారు. ఏ ఒక్కరితోనూ హేళనగా మాట్లాడవద్దని, పబ్లిక్‌లో మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. కేసుల నమోదులో జాప్యం చూపవద్దన్నారు. పలు కేసుల్లోనూ నిందితులకు శిక్షలు విధించే వరకు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని చెప్పారు.

గంజాయి క్రయవిక్రయాల మూలాలను గుర్తించి, రవాణాను పూర్తిగా నియంత్రించాలని ఆదేశించారు. జైళ్ల నుంచి విడుదలైన పాత నేరస్తులపై నిఘాతో పాటు వారి కదలికలపై సమాచారం ఉండాలని అన్నారు. చోరీలు జరిగినప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని, నేరస్తులు వదిలేసిన ఆనవాళ్లు, సీసీ కెమెరాల ఫుటేజీలు, ఇతరత్రా ఆధారాలతో కేసులు ఛేదించాలని చెప్పారు. ఛేదించిన కేసుల్లోనూ పూర్తిస్థాయిలో సొత్తు స్వాధీనం చేసుకోవాలని అన్నారు. పెండింగ్ కేసులపై దృష్టి సారించాలని తెలిపారు. మహిళలు, బాలికలు, చిన్నారులు అదృశ్యాలు, నేరాలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దన్నారు. రాత్రుళ్లు గస్తీ నిర్వహించే సిబ్బందితో సీఐలు మాట్లాడి, పలు సూచనలు చేయాలనీ, మద్యం మత్తులో ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని, బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఏఎస్పీలు విశ్వనాథ్ (తూర్పు సబ్ డివిజన్), కె.సుప్రజ (పరిపాలన), ఎ.శ్రీనివాసరావు (క్రైం), డీఎన్.మహేష్ (ఎస్ఈబీ), కె.కోటేశ్వరరావు (ఏఆర్), డీఎస్పీలు వై.జెస్సీ ప్రశాంతి, పోతురాజు, ప్రకాష్‌బాబు, శ్రీనివాస్‌రావు, చంద్రశేఖర్‌రావు, సీఐలు బి.నరసింహారావు, శ్రీనివాసరావు, బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

తెలంగాణ ఎడ్లకు మొదటి బహుమతి



బండను లాగుతున్న ఎడ్లు

బేస్తవారిపేట: మండలంలోని అక్కపల్లెలో ఉపదేశరామస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా శనివారం రాష్ట్ర స్థాయి బండ లాగుడు పోటీలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా నాదర్‌వలికి చెందిన వెంచెల ప్రసన్నారెడ్డి, కర్నూలు జిల్లా పీఆర్‌పల్లి గ్రామానికి చెందిన బంతుపల్లి శ్రీరాములు ఎడ్లు 2,200 అడుగుల దూరం లాగి మొదటి స్థానం సాధించాయి. నంద్యాల జిల్లా బిల్లలాపురానికి చెందిన భూమా గోవర్ధన్‌రెడ్డి ఎడ్లు 1915 అడుగులతో ద్వితీయ, పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి దప్పిలి అంజిరెడ్డి ఎడ్లు 1800.4 అడుగులతో మూడో, బేస్తవారిపేట మండలం జేసీ అగ్రహారం లక్కు నాగశివశంకర్ ఎడ్లు 1800 అడుగులతో నాలుగో, పెద్దారవీడు మండలం కస్నూతల కటికల జశ్వంత్ ఎడ్లు 1500 అడుగులతో ఐదో, రాచర్ల మండలం సత్యవేలుకు చెందిన బత్తుల బాలరాజు ఎడ్లు 1274 అడుగులతో ఆరో స్థానంలో నిలిచాయి. గెలుపొందిన ఎడ్ల యజమానులకు చిలకల కుటుంబ సభ్యులు వరుస రూ.60 వేలు, రూ.40 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలను బహుమతులుగా అందజేశారు.

HEALTH HOSPITALS
Prakasam Road, Tenali - 522201
(A 100 Bedded NABH Accredited Hospital)
WANTED
1. Ophthalmologist Surgeon
2. Optometrist
3. Ophthalmic OT Nurse
4. Marketing Executives
5. Senior Lab Technician
Ph: 76600 04091

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTOMOBILES

DRIVING SCHOOL

■ గాంధీ డ్రైవింగ్‌స్కూల్ నందు అనుభవం గల ఇన్‌స్పెక్టర్స్‌చే స్త్రీ/పు॥లకు కారుడ్రైవింగ్, స్త్రీలకు టూవీలర్ నేర్పించబడును. 5/1 బ్రాడీపేట, గుంటూరు. ✆ 9297309612, 9347807270

EDUCATION

■ 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట, Gnt ✆ 8008145899

■ Caliber Education' Online English Communication Skills classes for all age groups. For details Contact 9390006358.

TUTIONS

■ ఇంటర్‌సప్లిమెంటరీ ట్యూషన్స్(అన్ని గ్రూపులకు) చెప్పబడును. 100%పాస్ గ్యారంటీ శిక్షణ ఇవ్వబడును. సంప్ర॥ శ్రీ దివ్య ఇన్‌స్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 7396755801

HOME TUTIONS

■ Alpha Home tutions for inter / MPC / BiPC, Maths, Physics, Chemistry, Botony, Zoology,SSC, CBSC /ICSE all subjects. Gnt ✆ 9618295885,9494878807,9866460152

REAL ESTATE

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, JKC రోడ్, భవాని, & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, బాష్యం, జనచైతన్య మరియు అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9948779955

■ విజయవాడ & గుంటూరు గోరంట్ల, రెడ్డిపాలెం, కాజా, మంగళగిరి, పెద్దకాకాని మొదలగు గ్రామాలలోని ఇళ్ళు స్థలములు పొలములు ప్లాట్లు & జనచైతన్య ప్లాట్లు అ/కొ. 8281484079

■ గుంటూరు, శివగంగ కన్‌స్ట్రక్షన్ ఇన్నర్‌రింగ్‌రోడ్డు నందు అటు ఇటు హోటల్, ఫస్ట్ అద్దెరోడ్డులో త్రిబుల్ బెడ్రూం ఫ్లాట్‌లు ఫ్లోర్‌కి ఒకటి అమ్మకానికి కలవు. గుంటూరు, గోరంట్ల తూర్పు బజార్ దాటి పాపయ్య నగర్ 3వ లైన్‌లో 120 గజాలలో ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకానికి కలవు. మున్సిపల్ వాటర్ సదుపాయం కలదు. సంప్ర: 9848825956, 9494295654, 7095949243

■ GNT పొన్నూరు రోడ్ బుడంపాడు సెయింట్ మేరీస్ కాలేజి ఎదురు 25వ॥ 180గ॥, 200గ॥, వాటర్,రోడ్లు గ॥13k,వడ్లమూడి విజ్ఞాన్ ప్రక్కనే 100, 200గ॥ 4k- 10k. 9908685888

■ గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి కల్పతరువు, లాం, చలపతి, సొసైటీ, అగతవరప్పాడు, రెడ్డిపాలెం,వెనిగండ్ల,కొత్తబైపాస్, ప్రైవేట్ వెంచర్స్ & జనచైతన్య ఫ్లాట్స్ అ/కొ॥ 9492770739

■ లగ్జరీ ఇళ్ళు అపార్ట్‌మెంట్స్‌తో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న GMC పరిధి గోరంట్ల నందు అమరావతి రోడ్డుకుదగ్గర200వ.గ॥, 400వ.గ॥స్థలాలుఅమ్మకమునకు కలవు.బ్యాంకులోనుసౌకర్యం.నోబ్రోకర్స్ ✆ 8515714607

AGRI LAND FOR SALE

■ బాపట్లజిల్లా, కొరిశపాడు (మం.), బైవాలరావూరు గ్రామంలోని యల్8-81సెంట్లు వ్యవసాయ భూమి (పొలము) (Agri - Land) అమ్మబడును. సంప్ర॥ ✆ 97047 96098, 99088 62323.

FOR SALE

■ అమ్మకానికి 2.15 ఎకరం మంచి మాగాణి వ్యవసాయ భూమి మండూరు గ్రామం తెనాలి తాలూకాలో కలదు. ఫోన్ : 9437189609

FLAT FOR SALE

■ గుంటూరు బ్రాడీపేట 6/9 శ్రీరామనిలయం అపార్ట్‌మెంట్ 2BHK, 3rd ఫ్లోర్ ఫుల్ ఫినిష్డ్, ఉ॥ఫే / జిప్సం సీలింగ్ / బ్యాంకు లోన్/24గం॥ వాటర్ లగ్జరీ ఫ్లాట్ అమ్మకం ✆ 8918231613

■ 3 B/R East face 2270 Delux flats 5 floors ready to occupy. Ratna giri nagar, 1st line, near reliance, 1 KM Gujjanagundla ✆ 9100029529

■ గుంటూరు పట్టుగుంటకు దగ్గరలో అత్యంత నాణ్యతతో 2BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్ 40 లక్షలకే అమ్మబడును. విదాత్రి బిల్డర్స్ ✆ 6305874799

■ Ready to occupation full finished 2BHK Flat's Green Park apartment, Nallapadu, 1230Sq.ft All are East Facing RERA, SBI Approved. 8688536124

■ రెడీ టు ఆక్యుపై : గుజ్జనగుండ్ల డి-మార్ట్ దగ్గర, పలకలూరు రోడ్డు, రత్నగిరినగర్, 3వ లైన్, 2BHK(1180 sft),E/W ఫేసింగ్, ఫుల్‌ఫినిష్ లగ్జరీ ఫ్లాట్స్, అంజనీ మూర్తి ఆర్కేడ్. 9885049899

■ తెనాలి సాలిపేట టెలిఫోన్ exchange ప్రక్క రోడ్డులో ఫ్లోర్‌కి ఒకటి చొప్పున ఇండివిడ్యువల్ 3 BHK తూర్పు ఫేసింగ్ ఫ్లాట్స్ (1529 S.ft) మరియు Swaraj థియేటర్ వెనుక జోగయ్య వీధిలో proposed ఈస్ట్ ఫేస్ ఫ్లోర్‌కి ఒకటి చొప్పున 3 BHK (1841) ఫ్లాట్స్ అమ్మకం ✆ 90525 55999, 92485 31132

HOUSE FOR SALE

■ గుంటూరు, నల్లచెరువు, గాంధీనగర్ నందు B.ఫార్మ్ గల దాబా ఇల్లు 60 గజాలు, 2BHK, 25 లక్షలకే అమ్మబడును ✆ 8686650168

■ గుంటూరు సిటీ, 2/2 కోబాల్డ్‌పేట, పట్టాభిపురం పోలీసుస్టేషను దగ్గర సం.12లు క్రితం 2 సెంట్లలో నిర్మించిన డూప్లెక్స్ ఇల్లు అమ్మబడును. నం: 98487 46258

■ గుంటూరు, కోబాల్డుపేట, 1వ లైను నందు తూర్పు/దక్షిణం ఫేసింగ్ గల 300 Sq.yrds లో నిర్మించిన ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 96422 12075, 63028 97116

■ బాపట్ల రామకృష్ణాపురం మెయిన్ రోడ్డుపై 176 చ.గజాల్లో 16 గదులు 4 పోర్షన్లు గల 25,000/- అద్దెలు వచ్చు 2 అంతస్తుల తూర్పు ఫేస్ బిల్డింగ్ అమ్మబడును. ✆ 94924 33953

LAND FOR SALE

■ పల్నాడు జిల్లా, గురజాల మండలం, క్రొత్త అంబాపురం గ్రామములో గల గుంటూరు రోడ్డులో ఉన్న 2-20సెంట్ల భూమి అమ్మబడును. సంప్ర॥ 9394101852

PLOT FOR SALE

■ సత్తెనపల్లి, శాలివాహననగర్, వడ్డవల్లి, ఐరుకపాలెం డొంకరోడ్ నందు గల 114.88 చ॥గ॥ల నివాస ఖాళీ స్థలం SBI ఈ వేలం ద్వారా అమ్మకమునకు కలదు. ఫోన్: 7396221503

■ గుంటూరు సమీప వెంకటాయపాలెం మెయిన్ రోడ్డుకు అరకిలోమీటర్ దూరంలో అభినందన రోడ్ దగ్గరలో 504చ॥గ॥ స్థలం అమ్మబడును. 9052365959

■ గుంటూరు పట్టుగుంట కోదండ రామయ్యనగర్ 3వ లైను, దక్షిణం ఫేసింగ్ 250 చ॥గ॥ (45x50) స్థలము అమ్మకమునకు కలదు. తక్షణమే ఇల్లు కట్టుకునే విధంగా ఉన్నది. 9494600279

■ గుంటూరు పట్టుగుంట నుండి హైవే వైపు వెళ్ళు 80" అడుగుల VIP మెయిన్‌రోడ్డు BOSEMIU ఎదురు తక్షణమే ఇంటి నిర్మాణమునకు అనువైన 171 చ॥గ॥ (56.90x27.08) ఉత్తరం ఫేసింగ్ స్థలము అమ్మకమునకు కలదు. 9849590024

■ గుంటూరు లాం అగ్రికల్చర్ కాలేజ్ దగ్గర చలపతి యూనివర్శిటీ ప్రక్కన రవితేజ వెంచర్ నందు 320చ॥గ॥ స్థలములు అమ్మకమునకు కలవు ✆ 8885099960

■ రేపల్లె టౌన్‌లో 200 నుండి 1500 గజాలు గల తూర్పు & పడమర (30అ) రోడ్డు హద్దులతో వున్న ఇండ్ల ఖాళీ స్థలం అమ్మబడును. 9491911994

OLD BUILDINGS

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగుల గొట్టబడును. పాతకలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. 9703290782, 9700442419

TOLET

■ హాస్టల్‌కు బిల్డింగ్ కావాలన్నా, ఇవ్వాలన్నా, రన్నింగ్ హాస్టల్స్ వాల్యుకోవాలన్నా, వాల్యాలన్నా, హాస్టల్ వంట మరియు ఇంటీరియర్ సామాన్లు 1st hand & 2nd handవి కావాలన్నా, ఇవ్వాలన్నా. సం॥ బి.సాంబశివరావు, బ్రాడీపేట, గుంటూరు. Contact: 8096752421

■ గుంటూరు, కృష్ణనగర్ నందు ఇండిపెండెంట్ 2 B/R పోర్షన్ ఇల్లు, నార్త్, ఈస్ట్ ఫేసింగ్ 100% వాస్తు అద్దెకు ఇవ్వబడును ✆ 9440738778

■ గుంటూరు ATఅగ్రహారం మెయిన్లో ఇందిరా గాంధీ విగ్రహం సమీపంలో మొదటి అంతస్తు 2BHKపోర్షన్ అద్దెకు. కేవలం శాఖాహారులకు మాత్రమే ✆ 9490101300, 8885027150

■ పేరేచర్ల ఫ్లైఓవర్ (Flyover) దగ్గర నూతనంగా నిర్మించిన 15000 Sq.Ft. గోడౌను అద్దెకు కలదు. సంప్ర: 8317696126, 8309004292

■ Commercial Floor (First Floor) North East 1800 / 900 SFT 14/1 arundelpet , Guntur , Contact: 9182092534

TOLET COMMERCIAL

■ Showroom / Banks / Office, Ground floor, east facing, north east corner building. (with tiles, ceiling, LED Lights, Fans, Toilets) Arundelpet 13th lane, 2nd cross road, Guntur. 7997031333

■ గుంటూరు సిటీలోని కొరిటిపాడు కోళ్ళఫారం సెంటర్‌లో అన్ని వసతులతో కూడిన కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు కలదు. 9441128358, 9441411011

■ Co-Working Space/Office as per your needs ranging from 4500 with all ameneties at heart of guntur city near JKC College, Guntur. Ph:8885999177

LEASE/ RENT

■ గుంటూరు శ్యామలానగర్ 9వ వీధి రైల్వే ట్రాక్ వైపు డి.నెం. 9-6-237 నందు విశాలమైన ఇండిపెండెంట్ హౌస్ 2BHK కార్ పార్కింగ్ అన్ని సౌకర్యములతో అద్దెకు కలదు. 9492666816, 7036619521.

SERVICES

హస్తసాముద్రికం

■ హస్త సాముద్రికము(హ్యాండ్ రీడింగ్) ప్రశ్నాజాతకము-గృహవాస్తు నాకు సాధ్యమైనంతవరకు చెప్పగలను. అప్పికట్ల వెంకటేశ్వరరావు సిద్ధాంతి చినరావూరు పార్కు వద్ద, తెనాలి. 9441452404

ఆయుర్వేదం

■ ఊబకాయం, ఆయాసంకు, మూత్రపిండాలు పనిచేయక డయాలసిస్ చేయించువారు డయాలసిస్ లేకుండా రక్తంలో క్రియాటిన్ శాతం తగ్గడానికి మనం రోజు తినే మూలికలతో శాశ్వత నివారణ. 9848415615

BUSINESS OFFER

■ లక్ష్మీ బ్యూటీ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్. బేసిక్, అడ్వాన్స్, హైటెక్, డిప్లొమా కోర్సులు (సర్టిఫికెట్) ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు మాత్రమే. గుంటూరు ✆ 8309226522

■ అద్భుతమైన ఆదాయ అవకాశం. గుంటూరు సిటీని ఆనుకొని ఉన్న మా వెంచర్స్‌లో ప్లాట్లు సేల్స్ చేయుచూ లక్షల్లో ఆదాయం పొందండి. పూర్తి సపోర్ట్ ఇవ్వబడును. 83175 28192

■ అద్భుత వ్యాపార అవకాశం గ్యాస్, ప్రమాదాలను అరికట్టే సేఫ్టీ డివైస్ ప్రమోట్‌చేస్తూ రో॥ 5000/- వరకు సంపాదించే అవకాశం, ఏరియా వైజ్ ప్రాంఛైజీలకై సంప్ర: 9100532959

CHANGE OF NAME

■ కాసు అరుణ భర్త: వెంకటేశ్వరరెడ్డి, వయస్సు: 30సం॥లు, డోర్ నెం: 1-55, లింగంగుంట్ల అగ్రహారం, నరసరావుపేట(మం), పల్నాడు(జిల్లా), ఏ.పి. అను నేను గతంలో నా ఆధార్ కార్డ్ లో కె.అరుణ అని వున్నది ఇప్పుడు ఇంటి పేరులో పూర్తిగా కాసు అరుణగా మార్పించడమైనది. కాసు అరుణ, భర్త : వెంకటేశ్వరరెడ్డి

HEALTH CARE

■ మీ ఇంట్లో నుండే మీ అధిక బరువును (లావు) తగ్గించుకోండి / పెంచుకోండి చాలా సులభంగా, సురక్షితంగా, శాస్త్రీయంగా మంచి ఆహారమే మందుగా ఉండాలి. 9014756524, 9010167143

PEST CONTROL

■ చెదపురుగులు, బొద్దింకల నివారణ. 5 సం॥ గ్యారంటీ ANISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. ఫోన్: 8978672824, 9848131213

PACKERS & MOVERS

■ గుంటూరు: అన్ని జిల్లాలు, రాష్ట్రాలలో ఇంటి సామాన్లు ప్యాకింగ్ చేసి చేర్చబడును. మరియు స్క్రాప్, A/C,TV అమ్మదలచినవారు, కొనదలచిన వారు సంప్ర॥ 9032706346, 9121571853

WANTED

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ ఫార్మ్ ల్యాండ్ కంపెనీకి మార్కెటింగ్‌లో అనుభవం కలిగిన టెలీకాలర్స్, మార్కెటింగ్ టీమ్ లీడర్స్ కావలెను. 9030110144

■ గుంటూరు సిటీలో ప్రముఖ విద్యా సంస్థకు అనుభవం కలిగిన టెలీకాలర్స్ కావలెను. హరిహర మహల్ ఎదురు, కొరిటెపాడు. 8367421459

■ వాచ్‌మెన్, ఆయా కావలెను. భర్త వాచ్‌మెన్‌గా భార్య ఆయాగా పనిచేయుటకు భార్యాభర్తలు కావలెను. భార్యాభర్తలకు ఉచిత వసతి కలదు. యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భగత్‌సింగ్ బొమ్మ సెంటర్, కొత్తపేట, గుంటూరు. నం.9398281383, 9618955448

■ గుంటూరు కృష్ణమహల్ థియేటర్ ఎదురుగా గల శుభం రెసిడెన్సీ లాడ్జి నందు మేనేజర్‌గా పనిచేయుటకు కావలెను. లోకల్ వారికి మాత్రమే జీతం: 12,000/- సంప్ర: 7794946666

■ గుంటూరు పట్టుగుంటలోని ఆఫీసు నందు వర్క్ చేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. జీతం: 7000 + ఇన్‌సెంటివ్స్ టైమింగ్స్ 8am-2.30pm, అర్హత: 10th, 7036356380

■ మా సంస్థ నందు స్త్రీ/పు ఉద్యోగ అవకాశాలు కలవు ఎనీ క్వాలిఫికేషన్స్, చదువుతో సంబంధం లేదు, దరఖాస్తు ఫీజు లేదు. సంప్ర ॥ 9032353500, 9642747468

■ డిగ్రీ అర్హత, కంప్యూటర్ అనుభవం ఉన్న M/F రిసెప్షనిస్ట్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆసక్తి గల వారు మీ బయోడేటాతో ఆదిత్య కాంపిటీషన్స్, బ్రాడీపేట, గుంటూరు నందు సంప్ర॥ 9110588864

■ ఆటోనగర్ కంపెనీలో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. (జంట్స్) ITI వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. జీతం: 13,000/-. 8639332128, 9703316999

■ కంప్యూటర్స్, ఇంగ్లీష్, హిందీ, మాథ్స్, సైన్స్, సోషల్ 10th వరకు ఇంటర్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బయాలజీ, కామర్స్, సివిక్స్, ఫ్యాకల్టీస్ కావలెను. 4/1, బ్రాడీపేట, గుంటూరు. 8639024439

■ శారదా హైస్కూల్ పర్యూరు నందు IIT ఫిజిక్స్, కెమిస్ట్రీ & 3rd to 5th తెలుగు, ఇంగ్లీష్ EVS బోధించుటకు అర్హత అనుభవంగల టీచర్స్ కావలెను. సెల్: 9491477266

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్స్‌పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం : 15000 + ఇన్సెంటివ్స్, ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684

■ బిజినెస్ మేనేజర్స్/ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, తెలుగు, ఇంగ్లీష్ భాషలపై నైపుణ్యం, 5 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం గలవారు రెజ్యూములను hoadvtjobs@gmail.comకు పంపగలరు.

■ గుంటూరులోని ప్రముఖ డెంటల్ హాస్పిటల్ నందు వర్క్ చేయుటకు PROలు కావలెను ✆ 9603071333

■ గుంటూరు మార్కెట్ దగ్గర మా మెస్‌లో పని చేయుటకు స్త్రీ/పుకావలెను.ఉ॥11గం॥-సా॥6గం॥ వరకు, సా॥ 6గం॥ నుండి రాత్రి 11గం॥వరకు, భోజనం+వసతి ఫ్రీ. జీతం:7000 ✆ 9951304536

■ Wanted Teachers, AO, Incharge, IIT, Medical and Civil, Mentor's High school and Primary subject teachers. Yoga, classical, music, Dance Teachers for Aakash IIT, Medical & Civil foundation School, 2nd line, Pattabhipuram, Guntur Cont ✆ 9848796113, 8309680293

■ గుంటూరుసిటీ అమరావతిరోడ్ నందు పని చేయుటకు సెక్యూరిటీగార్డులు (M)కావలెను. 12 గం॥-12000, అ:10th ఆపైన, వ:45సం॥ లోపు, ఎత్తు-5.6, షరతులు వర్తిస్తాయి ✆ 7989846468

■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు స్వీట్స్, హాట్స్, పచ్చళ్ళు, కారం పొడులు తయారు చేయుటకు అనుభవం గల వంట స్టాఫ్ M/F కావలెను. ✆ 8309819518

■ ప్రముఖ మిర్చి ఎగుమతి కంపెనీ నందు పని చేయుటకు గుమస్తా కావలెను. ఆసక్తి కలవారు సంప్రదించండి. 7013633907

■ Good English Speaking and Computer knowledge required. Basic salary: 15000-20000. Cont : 8978419769

■ గుంటూరు సిటి పట్టాభిపురంలోని గ్యాస్ కంపెనీ నందు పనిచేయుటకు ఆఫీస్ స్టాఫ్, డెలివరీ బాయ్స్, మరియు గొడమ్ కీపర్స్ కావలెను. సంప్ర॥ 8978994812, 9390730001

■ గుంటూరు, పరిసర ప్రాంతాలలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థలు మరియు మిల్క్ డైరీలలో మా సంస్థ తరుపున పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సూపర్‌వైజర్ అర్హతలు:వయస్సు 30-45సం॥ ఇంటర్/డిగ్రీ, ఎత్తు 05'-06" పైన రిటైర్డ్ ఆర్మీ, పారా మిలిటరీ వారికి ప్రాధాన్యత. గార్డ్ అర్హతలు: వయస్సు 23-45 సం. 10th ఎత్తు: 05'-06" పైన. లేబర్ యాక్ట్ ప్రకారం జీతం.ఉదయం 11గం.నుండి మీ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్ర:సత్యా ఇన్వెస్టిగేషన్ & సెక్యూరిటీ సర్వీసెస్, బృందావన్‌గార్డెన్స్,ప్యారడైజ్ రెస్టారెంట్ ప్రక్కన గుంటూరు. 7095125556, 0863-2351838

■ అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి కొత్తరికార్డ్స్ వ్రాసినందుకు వారంవారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ చేయండి. 77308 98503

■ Wanted Teachers 6 to 10th All Subjects, Computer Operator, Drawing, Receptionist and PET. Sumedha High School, Guntur-4. 9440884154

■ Wanted GIS Engineers(Qual: B.Sc or Diploma (Mechanical or Civil)) or B.Tech (Preferably Mechanical or Civil), Analysts (Qual: Any Graduation), Data Entry Operators (Qual: Intermediate and above with 30 WPM Typing Speed with basic computer knowledge). Attractive Salary Package. Interested Candidates can walk in Interview from 10.30 AM on all week days at Apex Solutions Ltd. Contact on 9392757696 / 9573309609.

■ ప్రముఖ బిల్డర్ కంపెనీ నందు అపార్ట్‌మెంట్ ఫ్లాట్ సేల్స్ చేయుటకు ఎగ్జిక్యూటివ్ కావలెను.Qul:MBA/ సివిల్ ఇంజనీరింగ్/డిగ్రీ ✆ 6305874799

■ ప్రముఖ ఆయిల్ కంపెనీ నందు పని చేయుటకు అకౌంటెంట్(లేడీస్ & జంట్స్) ఫుల్ టైం వర్క్ చేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ మరియు ముఠావాళ్ళు కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే. 8142842888, 8712346578

■ Natural బ్యూటీపార్లర్ నందు వర్క్ చేయుటకు వర్కర్స్ కావలెను. 2 సం॥ అనుభవం ఉండాలి. జీతం: 10,000/- నుండి (అనుభవాన్నిబట్టి) పాత గుంటూరు. సంప్ర: 6303837283

■ గుంటూరులోని ప్రముఖ ఆప్టికల్ షాపు నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ అర్జెంటుగా కావలెను. మంచిజీతం, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును ✆ 8555834744

■ ఉచితం ఎలక్ట్రీషన్, కంప్యూటర్, English (3నెలలు) నేర్పించి ఉద్యోగం చూపించబడును. ఉచిత హాస్టల్&భోజనం, Age: 18-30సం॥లోపు, Q: SSC, ITI ఆపైన ✆ 9133444985/86/88

■ తెనాలిలో JMJకాలేజీఎదుట ఫ్యామిలీస్ కొరకు A.C.మినీ ఫంక్షన్ హాలు కలదు. ప్లేస్కూల్ బేబీకేర్ అడ్మిషన్లు జరుగుచున్నవి. A.C. Old Age Home Careకొరకు10000 ✆ 6303963067,7382961407

■ డ్యూటీ డాక్టర్స్, నర్సులు (ANM, GNM) రిసెప్షనిస్ట్ కావలెను. గుంటూరు కొత్తపేటలోని యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పని చేయుటకు డ్యూటీ డాక్టర్స్, నర్సులు, రిసెప్షనిస్ట్ కావలెను. 9398281383, 9618955448

■ గుంటూరులోని ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు నర్సులు మరియు రిసెప్షనిస్టులు కావలెను. సంప్ర॥ 0863-2222939

■ SWIGGY (స్విగ్గి)లో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. పార్ట్‌టైమ్/ఫుల్‌టైమ్ కలదు. జాయినింగ్ బోనస్:2000, రిజాయినింగ్ బోనస్:2000 ✆ 8328232583

■ గుంటూరు గోరంట్ల నందు దినదినాభివృద్ధి చెందుతున్న అమరావతిరోడ్డులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ప్లాట్లు అమ్ముటకు మార్కెటింగ్ స్టాఫ్ ఏజెంట్స్ కావలెను. మంచిజీతం+కమీషన్ ✆ 9393949456

■ తెనాలి లోకల్ నందు మరియు చేబ్రోలులో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. సమయం: 8గం॥లు మరియు 12 గం॥లు వారి అనుభవం బట్టి వేతనం కలదు. ✆ 9666228570/9493648570

■ Experienced Teachers for All Subjects III - X & Nur- II Mother Teachers. Sri Vidhya High School, NGGO's Colony, GNT. 9701022900

■ Wanted Fair & Good-Looking Female Tele Callers, Front Office Executives. No Of Vacancies 5, Salary 12k to 15k. Ph: 9989372111

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటి వద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర॥ 9063132743

■ గుంటూరు అరండల్‌పేట 15/1వలైను లోని మా ఆఫీసు నందు వర్క్ చేయుటకు లేడీస్‌కావలెను.Qul:10th/ఇంటర్,Age:18-30అర్హతజీతంమైనజీతం ✆ 8096809090

■ బట్టలషాపు నందు పనిచేయుటకు పురుషులు/స్త్రీ సేల్స్‌మెన్ + హెల్పర్స్‌గా కావలెను. కొత్తవారికి పనినేర్పబడును. 4/1 అశోక్‌నగర్, గుంటూరు ✆ 9852161223

■ గుంటూరు శ్రీనగర్ 3వలైను TATA Voltas సర్వీస్ సెంటర్ నందు లేడీ రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Qul:10th-డిగ్రీ, Sal:10K-11K ✆ 9652147186, 9154841895

■ ప్రముఖ దంతవైద్య కళాశాల నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ మరియు చైర్ అసిస్టెంట్స్ కావలెను. సంప్ర॥ 9515415343, 9247352111

■ ప్రముఖ స్కూల్ నందు హిందీ, మ్యాథ్స్ టీచర్స్ మరియు Primary English, EVS టీచర్స్ కావలెను. Classes: 1 to 10th, Cont: పట్టాభిపురం, గుంటూరు. 9010108655, 9989528111

■ గుంటూరు టు తెనాలి దారిలో వడ్లమూడి నందు గల పెట్రోల్ బంకు నందు పనిచేయుటకు స్త్రీ / పురుషులు స్టాఫ్ కావలెను. జీతం:10000-14000 ✆ 8143201106

■ గుంటూరు ITC కంపెనీ 8గం॥డ్యూటీ అనుభవం గల సెక్యూరిటీ గార్డులు కావలెను. అ:10 ఆపైన,వ:25-40సం॥, జీ:26రో॥ 11059+3042 +ESI 507 ✆ 7731864444, 7780436897

■ Wanted Mother Teachers for LKG &UKG Subjects teachers for 1st class to 5th class. Submit your resume in GNR Model School, NGGO's Colony, Main road, Guntur. Basic salary-15000.Mail:gsrinivasar5@gmail.com

■ గుంటూరులోని ప్రముఖ దయాగ్నోస్టిక్ సెంటర్ నందు న్యూట్రిషియనిస్ట్ (Nutritionist) గా పనిచేయుటకు అర్హత అనుభవం కలిగిన యువతీ యువకులు కావలెను ✆ 9052244488

■ Wanted recovery executives in guntur Local candidates only Salary 15k & incentives. 9985895737, 8106220699

■ Wanted Mother Teachers for LKG &UKG Subjects teachers for 1st class to 5th class. Submit your resume in GNR Model School, NGGO's Colony, Main road, Guntur. Basic salary-15000.Mail:gsrinivasar5@gmail.com

■ మార్టూరు బాపట్ల జిల్లా శ్రీశారదానికేతన్ పబ్లిక్ స్కూల్ CBSE నందు అనుభవం కలిగిన టీచర్స్ ఫిజిక్స్, ఇంగ్లీష్, మ్యాథమేటిక్స్, ఎకనామిక్స్, సోషల్, అకౌంటెన్సీ తెలుగు & వార్డెన్లు కావలెను. ✆ 85001 44189

■ సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 16,000/- అతి తక్కువ రేటుతో భోజనం, రూం ఫ్రీ. సంప్ర॥ 9951680117, 6304488636

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోర్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646.

■ స్టార్ హోంకేర్ HYDలో వృద్ధులకు, పేషంట్లకు సేవచేయుటకు, బీటీకేర్, ఇంటి/వంట పనికి స్త్రీ/పు, లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం : 16,000/- టూ 25,000/- రూం + భోజనం ఫ్రీ. ఫోన్: 80081 62793, 86398 28228

■ గుంటూరులోని ప్రముఖ సెక్యూరిటీ సర్వీస్ నందు ఆటోనగర్, లక్ష్మీపురం ఏరియాలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంటుగా కావాలి. 12 గంటల డ్యూటీ ✆ 96761 07661

■ DHL International Cargo Courier Servicesలో వర్క్ చేయుటకు క్యాబిన్ క్రూ లోడింగ్ full సర్వీసెస్ Office Admin Supervisors, Ground Staff, Team Leaders కావలెను. Q: 10th to any Degree , డిప్లొమా ITI, Age: 18+ 35, Food + Room free. Salary: 25,000/- to 32,000/- Ph: 81255 60645

■ తాడేపల్లిలో సెంచూరియన్ యూనివర్సిటీకై డ్రైవర్లు కావలెను. డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డుతో సంప్రదించగలరు. ✆ +91 88863 74941

■ ఫ్రాంఛైజ్ ఆఫర్ (పెట్టుబడి లేదు) మా సంస్థను మీ జిల్లాలో అభివృద్ధి చేయగలవారు కావలెను. Mega Group Man Power & Security. 7032610569, 7093125169.

■ ప్రకాశం జిల్లా, ఒంగోలులో నారాయణ రియల్ ఎస్టేట్ నందు మార్కెటింగ్ స్టాఫ్ M/F కావలెను. Q: 10th - MBA. జీతం + కమీషన్, భోజనం + ఫ్రీ రూమ్‌కలదు. ✆ 63046 42825, 77807 51944

■ హైదరాబాద్ నందు మల్లారెడ్డి కాలేజీకి దగ్గరలో గల 250 మంది స్టూడెంట్స్ ఉన్న పిజి హాస్టల్ నందు వంట చేయుటకు మరియు వంట సామానులు క్లీనింగ్ కొరకు భార్య భర్తల జంట కావలెను. సంప్ర: 99499 66477

■ హైదరాబాద్ నందు క్రిస్టియన్ హోంకేర్ సర్వీస్‌లో వృద్ధులను, పేషెంట్లను చూసుకోవటానికి M/F ఆయాలు కావలెను. మంచి జీతం, వసతి, భోజనం. ఫోన్ : 9030777509, 8077030288

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 18K-18K. విజయవాడ ఫోన్ : 9840528899 / 9840648899

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్ ఆయాలు, భార్యా భర్తలు కావలెను. ఫోన్: 9391036931, 9246585901

■ మా కంపెనీ నందు మీ ఇంటి వద్ద నుండి పనిచేయుటకు పార్ట్‌టైం/ ఫుల్ టైం టెలికాలర్స్ మరియు టీం లీడర్స్ వెంటనే కావలెను. జీతం: 16,000 నుండి 18,000, అర్హత:10th+ఫోన్: 9059200742, 8886821383

■ Communication Skill trainers. Qly:Any UG/PG, Age : Below 30Years. Sal: 15k-25k Send CV to hr.zealcareers@gmail.com. Contact :95333 83800, 97005 52483

■ Walk-in-interview: రిసెప్షనిస్ట్, PRO's, బ్లడ్‌బ్యాంక్ టెక్నీషియన్స్ (Q: D.MLT, B.Sc MLT) సంప్ర: విజయశ్రీ బ్లడ్‌బ్యాంక్, ఏలూరు కల్ రోడ్, విజయవాడ. ✆ 90100 95999

■ విజయవాడలో ప్రముఖ విద్యా సంస్థకు టెలికాలర్స్, బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, లేడీ JLS, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 83096 49068 / 99488 51101

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ పేజీలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరమివ్వాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.